DATE: 26-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 49

పేజీలు - 08
వెల: రూ 5/-

గురువారం 26 మే, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



కర్ణాటక కమిషన్‌తో తెలంగాణ బి.సి. కమిషన్ భేటీ 5లో



నిర్మల్ ఇరిగేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలి
చెక్‌డ్యామ్ పనులు గడువులోగా ముగించాలి 5లో



కాంగ్రెస్ పార్టీకి ఊహించని

## బిగ్ షాక్

- ఎస్పీ నుంచి రాజ్యసభకు కపిల్ సిబల్ నామినేషన్
- కాంగ్రెస్ పార్టీకి 16న రాజీనామా చేశానని వెల్లడి
- కాంగ్రెస్ అతిపెద్ద పార్టీ
- నేతలు వస్తుంటారు.. పోతుంటారన్న కెసి వేణుగోపాల్

## యాసిన్ మాలిక్‌కు జీవిత ఖైదు

కశ్మీర్ వేర్పాటు ఉగ్రవాదం కేసులో కీలక సూత్రధారి



**న్యూఢిల్లీ,మే25:** ఉగ్రవాద నిధుల కేసులో దోషిగా తేలిన వేర్పాటువాద నేత యాసిన్ మాలిక్‌కు ఢిల్లీలోని ప్రత్యేక న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. తీర్పు సందర్భంగా మాలిక్ కోర్టు హాలులో ఉన్నారు. యాసిన్ మాలిక్‌పై తీసుకున్న నిర్ణయాల దృష్ట్యా కోర్టులో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతకుముందు, ఈ కేసును

- మిగతా 2లో

# నేనిటు.. నువ్వటు

హైదరాబాద్‌కు నేడు ప్రధాని మోడీ రాక

ఐఎస్‌బి ద్విశతాబ్ది ఉత్సవాలకు హాజరు

- ప్రధాని పర్యటనకు దూరంగా సీఎం కేసీఆర్
- ప్రధాని పర్యటనతో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు
- పలుమార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు
- ప్రధానికి స్వాగత ఏర్పాట్లు పరిశీలించిన లక్ష్మణ్



**హైదరాబాద్,మే25:** ప్రధాని మోదీ గురువారం హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ప్రఖ్యాత ఐఎస్‌బి సంస్థ వార్షికోత్సవంలో పాల్గొంటారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్విదశాబ్ది ఉత్సవాలు, స్నాతకోత్సవ కార్యక్రమాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అయితే ఈ పర్యటనలో కెసిఆర్ పాల్గొనడం లేదు. ఇక్రిశాట్ ఉత్సవాల సందర్భంగా దూరంగా ఉన్నట్లే ఇప్పుడు ఐఎస్‌బి ఉత్సవాలకు కూడా కెసిఆర్ దూరంగా ఉండనున్నారు. ఇకపోతే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నగర పర్యటన సందర్భంగా గచ్చిబౌలిలో పోలీసులు ఆంక్షలు విధించారు. ఐఎస్‌బీకి 5 కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లు, పారా గ్లైడర్స్, మినీ ఎయిర్‌క్రాఫ్ట్‌లపై నిషేధం విధించారు.

- మిగతా 2లో

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అంగీకరించిన

# స్టాడ్లర్ రైల్

## తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

- 1000 కోట్ల పెట్టుబడి పెట్టనున్న స్టాడ్లర్ రైల్
- కేటీఆర్ సమక్షంలో దావోస్ వేదికగా ఒప్పందం
- ప్లైడర్ కంపెనీతో మంత్రి కేటీఆర్ చర్చలు
- రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి
- కేటీఆర్‌పై ఆశా జడేజా మోత్వాని ప్రశంసల వర్షం
- కేటీఆర్.. భావి ప్రధాని అని ప్రశంస

**హైదరాబాద్,మే25:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు స్టాడ్లర్ రైల్ ముందుకు వచ్చింది. ఈ మేరకు మంత్రి కే తారకరామారావు సమక్షంలో తెలంగాణ ప్రభుత్వంతో కంపెనీ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మేదో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, స్టాడ్లర్ రైల్ కలిసి ఈ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ని స్థాపించనున్నాయి. ఈ మేరకు స్టాడ్లర్ రైల్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు అన్స్ గార్డ్ బ్రోక్ మెయ్ , తెలంగాణ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ దావోస్ లోని తెలంగాణ పెవిలియన్ లో అవగాహన ఒప్పందంపైన మంత్రి కేటీఆర్ సమక్షంలో సంతకాలు చేశారు. ఈ ఒప్పందం మేరకు రానున్న రెండు సంవత్సరాల్లో తెలంగాణలో వెయ్యి కోట్ల రూపాయలను రైల్వే కోచ్ ఫ్యాక్టరీ స్థాపన కోసం కంపెనీ పెట్టుబడిగా పెట్టనున్నది. ఈ కంపెనీ ఫ్యాక్టరీ స్థాపన తర్వాత తయారు చేసే రైల్వే కోచ్ లను కేవలం భారతదేశం కోసం మాత్రమే కాకుండా ఏషియా పసిఫిక్ రీజియన్ కోసం సైతం ఎగుమతి చేయనున్నట్లు తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో తమ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ముందుకు వచ్చిన స్టాడ్లర్ రైల్ కంపెనీకి మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి భారతదేశానికే కాకుండా విదేశాలకు సైతం ఎగుమతి

- మిగతా 2లో



వంటనూనెల దిగుమతులపై

## సుంకం తగ్గింపు

2024 మార్చి 31వరకు పన్నుల మినహాయింపు

కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో తగ్గనున్న నూనెల ధరలు



**న్యూఢిల్లీ,మే25:** సన్ ఫ్లవర్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్ దిగుమతిపై కస్టమ్స్ సుంకం, వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్‌లను

- మిగతా 2లో

## టీఆర్ఎస్ పాలనే తెలంగాణకు రక్ష

- కేసీఆర్ లేకుంటే కుక్కలు చింపిన విస్తరే
- తెలంగాణను ఆర్థికంగా దెబ్బతీస్తున్న కేంద్రం
- మండిపడ్డ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్

**నల్గొండ,మే25:** టిఆర్ఎస్ అధికారంలో ఉంటేనే తెలంగాణకు రక్ష అని, లేకుంటే కుక్కలు చింపిన విస్తరి అవుతుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి అభివృద్ధి ముఖ్యమని.. కులాలు ముఖ్యం కాదని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ...

- మిగతా 2లో

అగ్రరాజ్యం అమెరికాలో

## మరోసారి కాల్పులు

- ఎలమెంటరీ పాఠశాలలో దుండగుడి కాల్పులు
- యువకుడి విచ్చలవిడి కాల్పుల్లో 21మంది మృతి
- మృతుల్లో 19మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు
- ఘటనపై తీవ్ర భావోద్వేగానికి గురైన అధ్యక్షుడు జో బైడెన్
- ఇలాంటి నరమేధాలకు ఇక స్వస్తి పలకాలన్న కమలా హ్యారిస్



**టెక్సాస్,మే25:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పులు చోటు చేసుకున్నాయి. టెక్సాస్‌లోని ఓ ఎలిమెంటరీ పాఠశాలలో దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ కాల్పుల్లో 19 మంది చిన్నారులు సహా 21 మంది మృతి చెందారు.

- మిగతా 2లో

పంచదార ఎగుమతులపై

## నిషేధం విధింపు

**న్యూఢిల్లీ,మే25:** దేశంలో చమురుధరలు ఆకాశాన్నంటాయి. ఈమధ్య కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ధరలు కొంచెం దిగివచ్చాయి. కొన్ని రాష్ట్రాలు కూడా వ్యాట్ తగ్గించుకోవడంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో

- మిగతా 2లో

# కోనసీమలో నిఘా వైఫల్యం

- ముందస్తు అంచనా వేయడంలో విఫలం
- ఆందోళనకారులను గుర్తించలేకపోయిన పోలీసులు



**అమలాపురం,మే25:** ఏ పేరువద్దు.. కోనసీమ ముద్దు.. అంటూ చేపట్టిన ఆందోళన అదుపు తప్పింది. సామాజిక వర్గాల ఆందోళనగా కోనసీమ ఆందోళన తీవ్రరూపం దాల్చడం ఆందోళన కలిగించే అంశం. పేరు మార్పును వ్యతిరేకిస్తూ కోనసీమ జేఏసీ పేరిట మరో ఉద్యమం మొదలైంది. అదే పేరును ఉంచాలని కోరుతూ వ్యక్తిగతంగా వినతిప త్రాలు ఇచ్చేందుకు గ్రామాల వారీగా ఆందోళనలు ప్రారంభ మయ్యాయి. దీనిలో భాగంగా మంగళవారం

- మిగతా 2లో

## ప్రజానాడి






## రాజ్యసభకు టీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

- సీఎం కేసీఆర్‌ను కలసిన రాజ్యసభ సభ్యులు
- తమకు అవకావం ఇచ్చినందుకు కృతజ్ఞతలు
- దామోదర్‌రావు, పార్థసారథిరెడ్డిలకు మంత్రుల అభినందన

**హైదరాబాద్,మే25:** రాజ్యసభకు టీఆర్ఎస్ అభ్యర్థులు దీవకొండ దామోదర్ రావు, బండి పార్థసారథి రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, కుటుంబ సమేతంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును ప్రగతి భవన్‌లో శుక్రవారం వద్దిరాజు రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అలాగే రాజ్యసభ సభ్యులుగా నామినేషన్ వేసిన అనంతరం, సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి, తమకు అవకాశం కల్పించి నందుకు దీవకొండ దామోదర్ రావు, బండి పార్థసారథి రెడ్డిలు కూడా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, నవీన్ రావు, ఖమ్మం జిల్లా ఎంపీ నామా నాగేశ్వర్ రావు ,ఎమ్మెల్సీ తాతామధు, ఎమ్మెల్యేలు విప్ రేగా కాంతారావు,

- మిగతా 2లో

**కరోనా పేషెంట్స్‌కు డబ్బు తిరిగి ఇవ్వాల్సిందే**

పలు ఆసుపత్రులకు వైద్య ఆరోగ్య శాఖ నోటీసులు జారీ

ఫిర్యాదులపై చర్యలకు దిగిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ 5లో



### కాంగ్రెస్ పార్టీకి ఊహించని
# బిగ్ షాక్

- ఎస్పీ నుంచి రాజ్యసభకు కపిల్ సిబల్ నామినేషన్
- కాంగ్రెస్ పార్టీకి 16న రాజీనామా చేశానని వెల్లడి
- కాంగ్రెస్ అతిపెద్ద పార్టీ
- నేతలు వస్తుంటారు.. పోతుంటారన్న కెసి వేణుగోపాల్

న్యూఢిల్లీ,మే25: కాంగ్రెస్‌కు మరో భారీ షాక్ తగిలింది. ఈ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి ,సీనియర్ లాయర్ కపిల్ సిబల్ హస్తానికి చేయిచ్చి, సైకిల్ ఎక్కారు. దీంతో కాంగ్రెస్‌కు భారీ షాక్ తగిలినట్టయ్యింది. పార్టీ సీనియర్ నేత, గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు, పేరు మోసిన న్యాయవాది కపిల్ సిబల్ పార్టీకి హఠాత్తుగా రాజీనామా చేసేశారు. చేయడమే కాదు.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమాజ్‌వాదీ పార్టీ మద్దతుతో యూపీ నుంచి రాజ్యసభ సభ్యునిగా నామినేషన్ కూడా దాఖలు చేసేశారు. అంతేగాకుండా సమాజ్ వాదీ పార్టీ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ నెల 16 వ తేదీనే.. కాంగ్రెస్‌కు రాజీనామా చేసినట్లు కపిల్ సిబల్ తెలిపారు. నామినేషన్ సమయంలో కపిల్ సిబల్ వెంట ఎస్పీ నాయకులు రాంగోపాల్ యాదవ్, ఉత్తమ్ పటేల్ సహా పలువురు నేతలు ఉన్నారు. సమాజ్ వాదీ పార్టీ మరో ఇద్దరు రాజ్యసభ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కపిల్ సిబల్‌తో పాటు జావేద్ అలీ, డింపుల్ యాదవ్‌ను రాజ్యసభకు నామినేట్ చేసింది.



సమాజ్‌వాదీ మద్దతుతో కపిల్ సిబల్ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారని సమాజ్‌వాదీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు. మరో ఇద్దర్ని కూడా తాము రాజ్యసభకు నామినేట్ చేసామని ప్రకటించారు. కపిల్ సిబల్ పేరు మోసిన లాయర్. పార్లమెంట్‌లో ఆయన సమర్థవంతంగా సమస్యలను ప్రస్తావించగలరు. సమాజ్‌వాదీ తరపున, ఆయన తరపున సమస్యలను ప్రస్తావిస్తారని మేము ఆశిస్తున్నామని అఖిలేశ్ ప్రకటించారు. పార్టీ సీనియర్ నేత కపిల్ సిబల్ గుడ్‌బై చెప్పడంపై కాంగ్రెస్ స్పందించింది. పార్టీ నుంచి నేతలు పోతుంటారు.. వస్తుంటారు.. ఎవర్నీ నిందించలేమని పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. ఇప్పటికే పార్టీ అధ్యక్షురాలు సోనియాకి ఆయన లేఖ రాశాని, కాంగ్రెస్ సిద్ధాంతాన్ని తాను నమ్ముతానని మాత్రం అందులో పేర్కొన్నారని, అంతకు మించి, సిబల్ ఏమీ అనలేదని కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. అయితే.. సిబల్ తన వైఖరిని పూర్తిగా పేర్కొనలేదని, పూర్తిగా పేర్కొన్న తర్వాతే మరింత స్పందించడానికి వీలవుతుందని కేసీ వేణుగోపాల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చాలా పెద్దపార్టీ అని, అనేక మంది నేతలు వస్తుంటారు? పోతుంటారని అన్నారు. పార్టీని వీడి వెళ్లేవారెవర్నీ తాను నిందిచాలని భావించడం లేదని కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. పార్టీని అతి త్వరలోనే పునర్వ్యవస్థీకరిస్తామని, అందరికీ అందులో బాధ్యతలుంటాయని వెల్లడించారు. మోదీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి విపక్ష నేతలను వేధిస్తోందని కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. ఏ ప్రభుత్వం కూడా ఉపయోగించని పద్ధతులను ఉపయోగిస్తూ? మోదీ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలను వేధిస్తోందని మండిపడ్డారు. ఈ పరిణామాలను కచ్చితంగా అధిగమిస్తామన్న నమ్మకం తమకుందని కేసీ వేణుగోపాల్ అన్నారు.

### యాసిన్ మాలిక్‌కు
## జీవిత ఖైదు

మొదటిపేజీ తరువాయి..

విచారిస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ యాసిన్ మాలిక్‌కు ఉరిశిక్ష విధించాలని అభ్యర్థించింది. మరోవైపు చట్టవిరుద్ధ కార్యకలాపాల చట్టం కింద చేసిన ఆరోపణలతో సహా తనపై వచ్చిన అన్ని ఆరోపణలను మాలిక్ అంగీకరించారు. టెర్రర్ ఫండింగ్ కేసులో కాశ్మీర్ వేర్పాటువాద నేత యాసిన్‌మాలిక్‌కు జీవితఖైదు విధించింది పాటియాలా హౌస్ కోర్టు . టెర్రర్ ఫండింగ్ కేసులో యాసిన్‌మాలిక్‌ను దోషిగా తేల్చింది ఎన్ఐఏ కోర్టు. కశ్మీర్ వేర్పాటు ఉగ్రవాదం కేసులో కీలక సూత్రధారి యాసిన్ మాలిక్. వేర్పాటువాదుల్ని రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించినట్టు ఆరోపణలు వచ్చాయి. డు. ఉగ్రవాదానికి నిధుల సమీకరణ, చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో యాసిన్ మాలిక్ సిద్ధహస్తుడని ఎన్ఐఏ విచారణలో తేలింది. కోర్టు తీర్పు సందర్భంగా ఢిల్లీతో పాటు కశ్మీర్‌లో భద్రత కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.యాసిన్‌మాలిక్‌పై కోర్టు తీర్పు సందర్భంగా కశ్మీర్‌లోయలో బంద్ పాటిస్తున్నారు. శ్రీనగర్‌లో సంపూర్ణ బంద్ జరుగుతోంది. అయితే తాను ఉగ్రవాదానికి దూరంగా ఉన్నానని , గాంధేయమార్గంలో పోరాటం చేస్తునట్టు తెలిపారు యాసిన్‌మాలిక్. అయితే యాసిన్‌మాలిక్‌కు మద్దతుగా పాకిస్తాన్ నేతలు , ప్రముఖులు ట్వీట్లు చేస్తున్నారు. యాసిన్‌మాలిక్‌పై తప్పుడు ఆరోపణలతో కేసులు పెట్టారని ట్వీట్ చేశారు పాక్ మాజీ క్రికెట్ షాహిద్ అఫ్రిదీ. పాక్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిని ఆశ్రయించాలని కోరుతూ ట్వీట్ చేశారు అఫ్రిదీ.

# నేనిటు.. నువ్వటు

మొదటిపేజీ తరువాయి..

ఏరియల్ వ్యూ కోసం లైవ్ టెలికాస్ట్‌పై పోలీసులు నిషేధించారు. అటు ఐఎస్‌బీ, హెచ్‌సీయూ పరిసరాల్లో పోలీసుల ఆంక్షలు కొనసాగనున్నాయి. గురువారం మధ్యాహ్నం ఒంటి నుంచి సాయంత్రం 5 గంటల వరకు బేగంపేట, ఐఎస్‌బీ, సెంట్రల్ యూనివర్సిటీలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయి. గచ్చిబౌలి స్టేడియం నుంచి విప్రో జంక్షన్ వరకు ఉన్న ఐటీ, ఇతర కంపెనీలు తమ ఆఫీస్ టైమింగ్స్‌ను మార్చు కోవాలని సూచించారు. ఈ రూట్లలో వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. గచ్చిబౌలి నుంచి లింగంపల్లి వైపు వెళ్లే వాహనదారులు గచ్చిబౌలి జంక్షన్ వద్ద మలుపుతీసుకుని బొటానికల్ గార్డెన్, కొండాపూర్ ఏరియా దవాఖాన, మజీద్ బండ కమాన్, హెచ్‌సీయూ డిపో రోడ్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. విప్రో జంక్షన్ నుంచి లింగంపల్లి వైపు వెళ్లే వాహనాలు.. క్యూ సిటీ, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి క్రాస్‌రోడ్, హెచ్‌సీయూ బ్యాక్ గేట్, నల్లగండ్ల మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. విప్రో జంక్షన్ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్లేవారు ఫెయిర్ ఫీల్డ్ హోటల్, నానక్‌రాంగూడ రోటరీ, ఓఆర్ఆర్ రోడ్, ఎల్ అండ్ టీ టవర్స్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. కేబుల్ బ్రిడ్జి నుంచి గచ్చిబౌలి జంక్షన్ వైపు వెళ్లే వాహనాలు.. జూబ్లీహిల్స్ రోడ్డు నం.45, మాదాపూర్ పీఎస్, సైబర్ టవర్స్, హైటెక్స్, కొత్తగూడ, బొటానికల్ గా÷-డ్గ÷న్, గచ్చిబౌలి జంక్షన్ మీదుగా దారిమల్లిస్తున్నట్లు చెప్పారు. ఆంక్షలు అమలులో ఉన్న సమయంలో సిటీలోకి భారీ వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధం విధిస్తున్నామని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురువారం సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు. ఇదిలావుంటే ప్రధాని పర్యటనకుమరోమారు కెసిఆర్ దూరంగగా ఉంటున్నారు. బుధవారం సాయంత్రం బెంగుళూరుకు సీఎం కేసీఆర్ వెళ్లనున్నారు. దీంతో ప్రధాని పర్యటనకు మరోసారి కేసీఆర్ దూరం కానున్నారు. గురువారం బెంగుళూరు నుంచి అన్నాహజారే స్వగ్రామం రాలె గావ్ సిద్ధి వెళ్లనున్నారు. అటు నుంచి కుటుంబ సభ్యులతో కలిసి షిర్డీ వెళ్లి అక్కడ సాయినాథున్ని దర్శించుకోనున్నారు. 29, 30 తేదీల్లో బెంగాల్, బీహార్ రాష్ట్రాల పర్యటనపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే గతంలో కూడా ప్రధాని మోదీ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు సీఎం కేసీఆర్ దూరంగానే ఉన్నారు. స్వల్ప జ్వరంతో బాధపడుతుండటంతో అప్పటి ప్రధాని పర్యటనకు కేసీఆర్ దూరంగా ఉన్నారు. ఇప్పుడు మరోసారి బెంగుళూరు టూర్ కారణంగా దూరం కానున్నారు. కేసీఆర్ కావాలనే ఇలా చేస్తున్నారని బీజేపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ప్రధాని మోదీ వస్తున్నారనే సీఎం కేసీఆర్ రాష్ట్రం విడిచిపోతున్నారని బీజేపీ నేత లక్ష్మణ్ పేర్కొన్నారు. బేగంపేట ఎయిర్‌పోర్టులో ఏర్పాట్లను లక్ష్మణ్ బృందం పరిశీలించింది. కేసీఆర్ నిబంధనలు పాటించకుండా నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. కేసీఆర్ చర్యలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఎయిర్ పోర్టులో పార్టీ తరపున ప్రధానికి సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఎయిర్ పోర్టులో ప్రధాని మోదీ ప్రసంగించే అవకాశం లేదన్నారు. ప్రధానికి సీఎం స్వాగతం పలికే ఆనవాయితీని కేసీఆర్ కాలరాశారన్నారు. రాష్ట్ర రైతులను వదిలి.. ఇతర రాష్ట్ర రైతులకు డబ్బులు ఇస్తున్నారని లక్ష్మణ్ విమర్శించారు.

### రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అంగీకరించిన
# స్టాడ్లర్‌రైల్



మొదటిపేజీ తరువాయి..

అయ్యేలా రైల్వే కోచ్ లను తయారు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడి ద్వారా తెలంగాణ రాష్ట్రం ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా మారిందనే విషయం మరోసారి నిరూపితమైందన్నారు. కంపెనీ పెడుతున్న వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడి ద్వారా 2500 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్న తమ యూనిట్ కంపెనీకి అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా మారబోతుందని కంపెనీ కార్యనిర్వాహక అధ్యక్షులు అన్స్ గార్డ్ బ్రోక్ మెయ్ తెలిపారు. తమ కంపెనీ ఏసియా పసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధిని సాధించేందుకు ఈ పెట్టుబడి దోహదపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ సంస్థకు అందిస్తున్న సహకారం పైన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. అంతర్జాతీయ స్థాయి కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. దావోస్ వేదికగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సవివరంగా తెలుపుతున్నారు. ఈ క్రమంలో పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఇప్పటికే పలు కంపెనీలు పెట్టుబడులు పెడుతామని ప్రకటించగా, తాజాగా మరో కంపెనీ ముందుకొచ్చింది. రాష్ట్రంలో మరో యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీ సిద్ధమైంది. దావోస్‌లో మంత్రి కేటీఆర్‌తో ష్నైడర్ కంపెనీ ప్రతినిధి చర్చించి ఈ విషయాన్ని ప్రకటించారు. కంపెనీ విస్తరణ ప్రణాళికలపై ష్నైడర్ కంపెనీ ప్రతినిధులు కేటీఆర్‌తో చర్చించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రెండో యూనిట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ష్నైడర్ కంపెనీ ప్రతినిధులకు కేటీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీఆర్‌పై ఏంజెల్ ఇన్వెస్టర్ ఆశా జడేజా మోత్వాని ప్రశంసల వర్షం కురిపించారు. ట్విట్టర్ వేదికగా కేటీఆర్‌తో దిగిన ఫొటోను షేర్ చేసిన ఆమె ఆసక్తికరమైన పోస్ట్ చేశారు.మోత్వాని ట్వీట్ చేస్తూ.. '20 ఏళ్లలో కేటీఆర్ దేశ ప్రధాని అయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఆలోచనల్లో ఉన్న స్పష్టత, దాన్ని అర్థమయ్యేలా విడమరిచి చెప్పగలిగే నైపుణ్యత ఉన్న ఒక యువ రాజకీయ నాయకుడిని నేను ఇప్పటి వరకు చూడలేదు. దావోస్‌లో తెలంగాణ టీమ్ దూసుకుపోతోంది. వీరిని చూస్తుంటే ఈ రోజు బిలియన్ డాలర్ల వ్యవస్థగా విస్తరించిన సిలికాన్ వ్యాలీ స్టార్టప్‌గా ఉన్న రోజులు గుర్తుకు వస్తున్నాయి' అంటూ ఆమె రాసుకొచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. కేటీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు, లైక్‌ల వర్షం కురిపిస్తున్నారు. ఇంతకీ ఈ ఆశా జడేజా ఎవరనేగా.. 2000లో సిలికాన్ వ్యాలీలో స్టార్టప్ ప్రారంభించిన ఈమె, ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా 200లకు పైగా టెక్ కంపెనీల్లో ఆమె పెట్టుబడులు పెట్టారు. దావోస్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే పలు కంపెనీలు వందల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. తాజాగా తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు స్టాడ్లర్ రైల్ ముందుకు వచ్చింది. ఈ మేరకు మంత్రి కే తారకరామారావు సమక్షంలో తెలంగాణ ప్రభుత్వంతో కంపెనీ ఎంఓయూ కుదుర్చు కున్నది. రాష్ట్రంలో ఉన్న మేధో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అండ్ స్టాడ్లర్ రైల్ కలిసి ఈ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పనున్నాయి. ఈ మేరకు స్టాడ్లర్ రైల్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు అన్స్ గార్డ్ బ్రోక్ మెయ్, తెలంగాణ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ దావోస్‌లోని తెలంగాణ పెవిలియన్‌లో కేటీఆర్ సమక్షంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఒప్పందం మేరకు రానున్న రెండేళ్లలో తెలంగాణలో రూ.1000కోట్లు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ స్థాపన కోసం కంపెనీ పెట్టుబడిగా పెట్టనున్నది.

### అగ్రరాజ్యం అమెరికాలో
## మరోసారి కాల్పులు

మొదటిపేజీ తరువాయి..

మృతుల్లో ఇద్దరు టీచర్లు కూడా ఉన్నారు. మృతి చెందిన విద్యార్థుల వయసు 4 నుంచి 11 ఏళ్ల మధ్య ఉంటుందని అక్కడి అధికారులు తెలిపారు. ఈ పాఠశాలలో మొత్తం 500 మంది విద్యార్థులు చదువుతున్నారు. మెక్సికన్ సరిహద్దులోని ఉవాల్డే నగరంలో అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. గత కొన్నేళ్లలో ఇది అత్యంత ఘోరమైన ఘటన ఇదేనని రాష్ట్ర గవర్నర్ గ్రేగ్ అబాట్ పేర్కొన్నారు. కాల్పుల నేపథ్యంలో వెంటనే అప్రమత్తమైన పోలీసులు పాఠశాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ కాల్పులు జరిపింది 18 ఏళ్ల టీనేజర్‌గా పోలీసులు గుర్తించారని గవర్నర్ తెలిపారు. అంతేగాక పోలీసుల కాల్పుల్లో దుండగుడు మృతి చెందినట్లు గవర్నర్ స్పష్టం చేశారు. కాగా, 2018లో ఫ్లోరిడాలోని పార్క్‌ల్యాండ్‌లో జరిగిన కాల్పుల్లో 14 మంది హైస్కూల్ విద్యార్థులతో సహా ముగ్గురు టీచర్లు మృతిచెందారు. ఈ ఘటన తర్వాత అగ్రరాజ్యంలో ఇదే అత్యంత దారుణ సంఘటనగా పోలీస్ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దేశ అధ్యక్షుడు జో బైడెన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలిజేశారు. దేశంలోని గన్ లాబీకి వ్యతిరేకంగా అమెరికన్లు నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులకు పిల్లలు శాశ్వతంగా దూరం కావడం అంటే.. అది వాళ్ల గుండెకు మాయని గాయమని, కొంతకాలం వరకు కోలుకోలేని క్షోభ అంటూ బైడెన్ చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా కారు ప్రమాదం రూపంలో



తనకు దూరమైన మొదటి భార్య, కూతురిని అధ్యక్షుడు గుర్తు చేసుకున్నారు. అటు ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు ఇక చాలని.. ఇకపై ఇలాంటి వాటికి చోటు ఇవ్వకూడదని పేర్కొన్నారు. దేశం మేలుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆమె తెలిపారు. మన గుండెలు బద్దలు అవుతూనే ఉన్నాయి. చర్యలు తీసుకోవడానికి ధైర్యం చేయాలి అని కమలా చెప్పు కొచ్చారు. సల్వడార్ రామోస్ అనే 18 ఏండ్ల యువకుడు మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఉవాల్డేలోని రాబ్ ఎలిమెంటరీ స్కూల్‌లోకి ప్రవేశించాడు. తనవెంట తెచ్చుకున్న తుపాకీతో కాల్పులకు తెగబడ్డాడని పోలీసులు చెప్పారు. దీంతో 21 మంది అక్కడికక్కడే చనిపోగా, పలువురు గాయపడ్డారని తెలిపారు. అయితే ఘటన జరిగిన వెంటనే పోలీసులు ఆ స్కూల్‌ను చుట్టుముట్టారని, వారు జరిపిన కాల్పుల్లో గన్‌మ్యాన్ కూడా చనిపోయాడని వెల్లడించారు. కాల్పులకు గల కారణాలు తెలుసుకునేందుకు ఎఫ్‌బీఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

### వంటనూనెల దిగుమతులపై
## సుంకం తగ్గింపు

మొదటిపేజీ తరువాయి..

తొలగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఏడాదికి 20 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సన్ ఫ్లవర్, సోయాబీన్ నూనెలపై పన్ను మినహాయింపు వర్తిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. దీంతో 2024 మార్చి 31 వరకు మొత్తం 80 లక్షల మెట్రిక్ టన్నుల నూనెల దిగుమతికి పన్ను భారం ఉండదు. దేశంలో వంటనూనెల ధరలు తగ్గి, ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చేందుకు ఉపయోగపడుతందంది. దిగుమతులు కోటా కోసం మే 27 నుంచి జూన్ 18 లోపు సంస్థలు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. ఈ కోటాకు మించి దిగుమతి చేసుకునే నూనెలకు సుంకాలు మామూలుగా ఉంటాయన్నారు.ప్రస్తుతం వంటనూనెలపై కస్టమ్స్, సెస్ 5.5 శాతం వసూలు చేస్తున్నారు. ఈ పన్ను లేకుంటే సోయాబీన్ ఆయిల్ లీటరుకు 3 రూపాయలు తగ్గుతుందని తెలిపారు ఎక్స్ పర్ట్స్. మరోవైపు పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడం వల్ల రవాణా ఛార్జీల రూపేణ కొంత ఉపశమనం లభిస్తోంది. ఈఏడాది చక్కెర ఎగుమతులను 10 మిలియన్ టన్నులకే పరిమితం చేస్తూ ఆదేశాలు జారీ చేసింది కేంద్రం. తగినంత చక్కెర నిల్వలు అందుబాటులో ఉంచి, ధరలు పెరగకుండా చూసేందుకు ఈ నిర్ణయం తీసుకంది. జూన్ 1 నుంచి ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయి. చక్కెర ఎగుమతులపై ప్రభుత్వం పరిమితులు విధించడం గత ఆరేళ్లలో ఇది తొలిసారి.

### పంచదార ఎగుమతులపై
## నిషేధం విధింపు

మొదటిపేజీ తరువాయి..

నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరిగిపోవడంతో ద్రవ్యోల్బణం కూడా బాగా పెరిగింది. ఆల్ టైం హైకి చేరింది. గోధుమల ధరల్ని నియంత్రించేందుకు కేంద్రం ఎగుమతుల్ని నిషేధించింది. అదే బాటలో మరో కీలక నిర్ణయం తీసుకుంది కేంద్రం. పంచదార ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. దేశంలో ధరలు పెరిగిపోతున్న నేపథ్యంలో డిమాండ్‌కు తగ్గట్టు నిల్వలు, ధరల స్థిరీకరణ దృష్ట్యా గత ఆరేళ్లలో తొలిసారి పంచదార ఎగుమతులపై పరిమితులు విధించింది. 100 %ామీ%(లాంగ్ టన్ మెజర్‌మెంట్)లకు మించి పంచదార ఎగుమతి చేయడానికి వీల్లేదని ప్రకటించింది. జూన్ 1 నుంచి ఈ నిబంధన వర్తించనుంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా పంచదార సప్లయ్‌లో తేడాలు వచ్చాయి. దీంతో దేశీయంగా పంచదార ధరలు పెరిగాయి. కేంద్రం తాజా నిర్ణయంతో పంచదార మరింతగా అందుబాటులోకి రానుంది. కేంద్రం విధించిన ఈ పరిమితి సెప్టెంబర్ 30, 2022 వరకూ వర్తిస్తుంది. ఈసీజన్ వరకూ దేశంలో 65-65 ఎల్ఎంటీ టన్నుల పంచదార నిల్వలు అందుబాటులో వుంటాయి. ఈ స్టాక్ దాదాపు 2-3 నెలలపాటు సరిపోతుందని కేంద్రం చెబుతోంది.

## రాజ్యసభకు టీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

మొదటిపేజీ తరువాయి..

వనమా వెంకటేశ్వర్ రావు, ఉపేందర్ రెడ్డి, రాములు నాయక్, మెచ్చా నాగేశ్వర్ రావు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.తెలంగాణ నుంచి వచ్చే నెల 21తో పదవీకాలం ముగియనున్న రెండు రాజ్యసభ స్థానాలకు గత మంగళవారం నోటిఫికేషన్ విడుదలైంది. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా దామోదర్‌రావు, హెటిరో పార్థసారధికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో పాటు పలువురు నేతలు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కోనసీమలో నిఘా వైఫల్యం



మొదటిపేజీ తరువాయి..

భారీ ప్రదర్శనగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు పిలుపునిచ్చారు. పోలీసులు ఈ ర్యాలీకి అనుమతి ఇవ్వకుండా భారీ భద్రత ఏర్పాటుచేసి అడుగడుగునా అడ్డగించడంతో ఉద్యమం అదుపు తప్పి విధ్వంసానికి కారణమైంది. ప్రశాంతంగా ఉండే కోనసీమ భగ్నమైంది. సామాజికవర్గాల వార్ ప్రారంభానికి జిల్లా పేరు మార్పే వేదికైంది. జిల్లాల విభజనలో భాగంగా తూర్పుగోదావరి నుంచి కోనసీమ జిల్లాను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. కానీ కోనసీమకు అంబేడ్కర్ జిల్లాగా నామకరణం చేయాలని మార్చి, ఏప్రిల్‌లో తీవ్రస్థాయిలో ఉద్యమాలు జరిగాయి. కానీ విభజన తర్వాత ప్రభుత్వం అంబేడ్కర్ జిల్లా పేరును పక్కనపెట్టి కేవలం కోనసీమ జిల్లాగానే అధికారికంగా కొనసాగించింది. దీనికి నిరసనగా కోనసీమ జిల్లావ్యాప్తంగా పలు దళిత సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. మంత్రులు, ఎమ్మెల్యేల ముట్టడికి దిగాయి. దీంతో ఆందోళనలు, నిరసనలకు తలొగ్గిన ప్రభుత్వం కోనసీమ జిల్లాను బీఆర్ అంబేడ్కర్ జిల్లాగా పేరు మార్చుతూ ఈనెల 18న ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేసింది. దీంతో ఒక వర్గం సంబరాలు చేసుకోగా, మరో సామాజికవర్గం ఆందోళనలకు దిగింది. కోనసీమ జిల్లాగా మాత్రమే పేరు కొనసాగించాలంటూ ఉద్యమానికి సిద్ధమైంది. అదే సమయంలో ఈనెల 19న తెల్లవారు జామున అయినవిల్లి మండలం శానపల్లి లంకగ్రామంలో స్థానిక ప్రజలు, కొందరు వైసీపీ నేతలు సీఎం జగన్‌కు వ్యతిరేకంగా ఆందోళన లకు దిగారు. జగన్ దిష్టిబొమ్మను దహనం చేసి శవయాత్ర నిర్వహించడం కలకలం రేపిం ది. తిరిగి ఈనెల 20న కోనసీమ జిల్లా పేరును కొనసాగించాలంటూ జేఏసీ నేతలు అమలా పురం కలెక్టరేట్ ముట్టడికి అయిదు వేల మంది వరకు తరలివచ్చారు. అదే సమయంలో పోలీసులు వీరిని నియంత్రించారు. అయినా పోలీసులను కాదని కలెక్టరేట్‌ను ముట్టడించారు. దీంతో అప్పటి నుంచి కోన సీమ జిల్లా పేరు కొనసాగించా లంటూ ఆందోళనలు చేసేవారిని పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ లు చేయడం మొదలుపెట్టారు. జిల్లా పేరు కొనసాగించాలని కోరుతూ జేఏసీ మంగళవారం కలెక్టరేట్‌కు ర్యాలీ చేపట్టగా, అది ఇలా అదుపు తప్పింది. పోలీసులకు సరైన అంచనా లేకపోవడం వల్లే పరిస్థితి తప్పినట్టుగా కనిపిస్తోంది. పోలీసు ఉన్నతాధికా రులకు కోనసీమ పరిస్థితుల పట్ల అవగాహన లేకపోవడం, స్థానిక అధికారులకు ప్రజలతో సంబంధాలు కొరవడడంతోపాటు నిఘావర్గాలు నిద్రావస్థలో ఉండడం వెరసి అమలాపురంలో మంగళవారం జరిగిన అల్లర్లకు పరోక్షంగా కారణమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్తగా అమలాపురం కేంద్రంగా జిల్లా ఆవిర్భవించడంతో పోలీసు అధికారులు వివిధ ప్రాంతాలకు చెందిన వారిని ఇక్కడ నియమించారు. చాలామంది పోలీసు అధికారులకు కోనసీమ పూర్వపు పరిస్థితులపై అవగాహన లేదు. దీనికితోడు గ్రామీణ ప్రాంతాల్లో ఏం జరుగుతుందనే నిఘా సమాచారం రాబట్టుకోవడంలో పోలీసులు పెద్దగా దృష్టి సారించలేదు. వీటన్నింటి పర్యవసానమే అమలాపురంలో ఆందోళనల తీవ్రతకు పరోక్షంగా కారణమయ్యారు. అయితే పోలీసులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడంలో వైఫల్యం చెందారు. కొద్దిమందిని అదుపులోకి తీసుకుని స్టేషన్లకు తరలించడంపైనే దృష్టి పెట్టారు తప్ప భారీ మొబలైజేషన్ అవుతున్న ప్రాంతాలపై వారికి అవగాహన లేకపో వడంతో పట్టించుకోలేదు.

## టీఆర్ఎస్ పాలనే తెలంగాణకు రక్ష

మొదటిపేజీ తరువాయి..

గత రెండు మాసాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఇది ఫెడరల్ వ్యవస్థకు విఘాతమని, రాష్ట్రాలు బలంగా ఉంటేనే కేంద్రం బలంగా ఉంటుందని తెలిపారు. అభివృద్ధిలో ముందుండే రాష్ట్రాలను కేంద్రం ప్రోత్సహించాలని ఆయన అన్నారు. అయితే అందుకు విరుద్ధంగా ఆర్థికంగా దెబ్బతీసే కుట్ర జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే



తెలంగాణపై కుట్రలు చేస్తున్నదని, రాష్ట్ర ఆర్థిక వనరులను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నదని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడుస్తూ రాష్ట్రాల అస్తిత్వాన్ని దెబ్బతీయలని చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాకుండా కుట్ర చేస్తున్నదని విమర్శించారు. పైగా రాష్ట్ర బీజేపీ నాయకులు తెలంగాణ పరువు పోయేలా మాటలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నాయని, అందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. ప్రతిపక్ష నాయకులు నేడు కులాల గురించి మాట్లాడుతున్నారని, అధికార యావ తప్ప వారికి వేరే ప్రాధాన్యం లేదని విమర్శించారు. తమకు అభివృద్ధి ముఖ్యమని, కులాలు కాదని చెప్పారు. కొన్ని శక్తులు కులాల పెరుచెప్పుకొని అధికారంలోకి రావాలని కుట్రలు పన్నుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలు ఎప్పుడూ కుల రాజకీయాలను నమ్మరని, అభివృద్ధి చేసినవారికే ఓట్లు వేస్తారని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన పార్థసారథిరెడ్డి హెటిరో ఫార్మాతో దేశ అభివృద్ధికి పాటు పడ్డారని చెప్పారు. అలాంటి వ్యక్తికి సీఎం కేసీఆర్ రాజ్యసభ ఇవ్వడం హర్షనియం. విభజన చట్టంలోని అంశాలను అమలు చేసేలా ఆలోచన చేయాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ఆయన కోరారు.

## మండల ఐటి సెల్ కన్వీనర్‌గా రామగిరి రవి

ఇబ్రహీంపట్నం మే 25 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు బట్టు జకరయ్య మండలంలోని గోధూర్ గ్రామానికి చెందిన రామగిరి రవి ని మండల ఐటి సెల్ కన్వీనర్ గా నియమించడం జరిగింది. పార్టీ కార్యక్రమములను కేంద్ర ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ



అభివృద్ధికి పాటుపడాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, మండల ఉపాధ్యక్షులు వై. బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో సుజిత్ రావు భేటి

### తాజా రాజకీయాలపై చర్చ

మెట్ పల్లి మే 25 (ప్రజామంటలు): పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కోరుట్ల నియోజకవర్గ నేత కల్వకుంట్ల సుజిత్ రావు కలిసారు. జగిత్యాల లోని ఎమ్మెల్సీ ఇంట్లో అర గంట సేపు సమావేశం అయ్యారు. కోరుట్లలో కాంగ్రెస్ పార్టీ గురించి సుజిత్ రావు ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అడిగి



తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకి మరింత చేరువవ్వాలని, వరంగల్ డిక్లరేషన్ ను ప్రతి గడప గడపకు వెళ్లి వివరించాలని సూచించారు. రైతులకు, రోజువారీ కూలీలకు డిక్లరేషన్ చేరే విధంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఇట్టి సమావేశంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అక్బర్, ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జలీల్, మామిడి రాజ శేఖర్ రెడ్డి, చిన్నా రెడ్డి, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో వైభవంగా జరిగిన పెద్ద హనుమాన్ జయంతి

చిగురుమామిడి మే 25 (ప్రజామంటలు): ఇందుర్తిలో అంగరంగ వైభవంగా పెద్దహనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఉ



దయం 5:00 గం.లకు సుప్రభాత సేవబీ 6:00 గం.లకు గణపతి పూజబీ 7:30 ని.ల నుండి సర్వదర్శనం 9:00 గం.లకు స్వామి వారి మూల విరాట్ కు పంచామృత మాన్యుసూక్త రుద్రాభిషేకముబీ 11 గం.లకు సింధూర లేపణముబీ 12 గం.లకు నాగవల్లి అష్టోత్తర పత్రపూజ, మహామంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ అనంతరం మద్యాహ్నం 1:00 గంటలకు మహా అన్నదానము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంతాల శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, గురుస్వామి అనగోని శ్రీనివాస్, నేదునూరి సంపత్, కూన సంతోష్ కుమార్, సుదగోని శ్రీనివాస్, నాము దిలీప్, శ్రీరాములు రాజయ్య, కుట్ల శ్రీనివాస్, శంకరాచారి, రాయమల్లు, అంజి, రాములు గ్రామ ప్రజలు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తె మట్టెలు అందించిన ముక్కెర



తరిగోప్పుల మే 25 (ప్రజామంటలు): గ్రామం లోని బిజెపి మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీను, యువ మోర్చా మండల అధ్యక్షుడు జంగా వీరకుమార్ అద్వర్యంలో పింగళి లక్ష్మి-గాలిరెడ్డి ల కుమార్తె మాధవి వివాహానికి పుస్తె మట్టెలు అందించిన బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో బెంజిగం రాజు, పింగళి వేణుగోపాల్ రెడ్డి, పాండ్యల రాజు, జల్లి శ్రీనాద్, వినేష్, సుంకరి శ్రీకాంత్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెరాస రాజ్యసభ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్

హైదరాబాద్ మే 25 (ప్రజామంటలు): రాజ్యసభ ఎన్నికల సందర్భంగా నామినేషన్ వేయనున్న నమస్తే తెలంగాణ పత్రిక ఎండీ దామోదర్ రావు కు మరియు హెటిరో డ్రగ్స్ ఎండీ డా. బండి పార్థసారథి రెడ్డికి, వద్ది రాజు రవిచంద్రకు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. దీవకొండ దామోదరరావు రాజ్యసభ నామినేషన్ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దామోదర్ రావు జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునురు గ్రామానికి చెందిన వారని విద్యాభ్యాసం అంతా ఇక్కడే చేశారని, జిల్లాకు రాజ్యసభ సీటు దక్కడం పట్ల జిల్లా ప్రజల తరఫున ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని తెలంగాణ మలి, తుది దశ ఉద్యమంలో పాల్గొని ముఖ్యమంత్రి కెసిఆర్ వెంట నడుస్తూ తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన వారిలో దామోదర్ రావు ఒకరని, పార్టీలో పోలిట్ బ్యూరో సభ్యుడు గా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేశారు అని, తెలంగాణ పబ్లికేషన్స్ స్థాపించి నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే వార్త దినపత్రిక లను నిర్వహిస్తున్నారని, నేడు వారి కష్టానికి గుర్తింపుగా ముఖ్యమంత్రి రాజ్యసభ కు ఎంపిక చేయడం



ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాకునురి ప్రశాంత్ రావు, గంద్ర ప్రతాప్ రావు పాల్గొన్నారు.

# బీహార్ ప్రభుత్వం వలెనే

### తెలంగాణలో కూడా బిసిల కుల గణన చేయాలె

జగిత్యాల మే 25 (ప్రజామంటలు): భారతదేశ వ్యాప్తంగా ఉన్న బిసి కులాలు వారి కుల ప్రాతిపదికన జన గణన చేయాలని బిసి సంక్షేమ సంఘం ఎన్నో మార్లు కేంద్ర ప్రభుత్వానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్న విషయం తెలిసిందే. కాని బిసిలను అనచివేసి రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్న అగ్రవర్ణాలవారు వివిధ పార్టీలలో బలమైన నేతలుగా ఉంఢీ బిసి జనగణనను ఎన్నో



సంవత్సరాల నుండి అడ్డుకుంటున్నారు. బిసిలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. బిసి ప్రధాన మంత్రి అని చెప్పుకునే నరేంద్ర మోడి కూడా ధైర్యంలేని ప్రధాని గా బిసిలలో గుర్తింపు పొందియున్నారు. భారతదేశంలోనే అత్యంత ధైర్యవంతుడనుకున్న నరేంద్రమోడి బిసిలకు చేసింది ఏమిలేదు. దేశంలో మెజార్టి ప్రజలైన బిసిల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనారు అని చెప్పాలి. ఎందుకంటే కేంద్రంలో బిసి మంత్రిత్వశాఖ లేదు. అలాగే బిసిల చిరకాల వాంచ. బిసిల కుల జనగణన బిసిలకు రిజర్వేషన్లు ఇంతవరకు అమలు పర్చలేని నరేంద్రమోడి కొన్ని సంవత్సరాల నుంఢీ ఎందరో బిసిలు బిసిల కుల గణన గురించి పోరాటాలు చేస్తున్నా పట్టించుకోవడంలేదు. ప్రస్తుతం వున్న భారతదేశ పాలకుల కంటే బ్రిటీష్ పాలకులే నయమని చెప్పాలి. 1931 లోనే బిసిలలో కులాల వారిగా జనగణన చేసినారు.స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా చిత్త శుద్ధిలేని మనుషులుగా చరిత్రలో మిగిలిపోతారు. కాని భారతదేశంలో ఒక ముఖ్యమంత్రి నితిష్ కుమార్ ధైర్యంగా ఒక మంచీ నిర్ణయం తీసుకున్నారు. ఎన్ని అవతరాలు ఎదురైనా అధికారాన్ని తృణ ప్రాయంగా పెట్టిబిసి కుల గణన తప్పక చేస్తానంటు బీహార్ లో మొదలు పెట్టడం బిసిలకు శుభ సూచకం. రాబోయే కాలంలో ధైర్యవంతుడైన వ్యక్తిగా నితీష్ కూమార్ ను సమస్త బిసిలు గుర్తించి వారిని భారతదేశ ప్రధానిగా చేస్తె బిసిలు పలు సమస్యలు రిజర్వేషన్లు దేశవ్యాప్త బిసికుల గణనచేసిన వ్యక్తిగా నితీష్ దేశంలోనే ముందు వరుసలో ఉంటారని బిసి సంఘాలు కోరుకుంటున్నారు. బీహార్ ముఖ్యమంత్రి తరహాలోనే ముఖ్యమంత్రి కెసిఆర్ ధైర్యమైన నిర్ణయం తీసుకోని తెలంగాణలో బిసి జన కుల గణన మొదలు పెట్టి అసెంబ్లిలో తీర్మాణం చేయాలని బిసి సంఘాల తరపున డిమాండ్ చెస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజుతో పాటు రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటీ భార్గవరాం, బొమ్మకంటి చంద్రయ్య, కాళ్ల రాజయ్య, పెద్దిరాజు, బాలె వరుణ్, గట్ల శ్రీనివాస్, గాలిపెల్లి గంగాప్రసాద్, గడప చంద్రశేఖర్ తదితరులు పాల్గేన్నారు.

## ఎం.సి.హెచ్. ఎదురుగా ఉన్న ప్రైవేట్ మెడికల్ దుకాణాలు మూసివేయాలి

జనగామ మే 25 (ప్రజామంటలు): జనగామ ఎం.సి.హెచ్. హాస్పిటల్ ఎదురుగా ఉన్న ప్రైవేట్ మెడికల్ దుకాణాలు వెంటనే అధికారులు మూసివేయాలని తెలంగాణ నవ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు యాసారపు కర్ణాకర్ డిమాండ్ చేశారు. బుధవారం జనగామలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఎంసిహెచ్ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసినప్పుడు ఎదురుగా ఉన్న మెడికల్ షాప్ లను సీజ్ చేయమని ఆదేశాలు జారీ చేయగానే మెడికల్ షాప్ లను సీజ్ చేసిన అధికారులు, మళ్లీ మెడికల్ షాప్ లను తెరవవడానికి ఎలా పర్మిషన్ ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నప్పుడు ప్రైవేట్ మెడికల్ షాప్ లో మళ్లీ ఎందుకు తీస్తున్నారని ఆయన అన్నారు. ఇంతకుముందు కూడా డాక్టర్లు లేక గర్భిణీలను ప్రైవేట్ కు పంపించినప్పుడు ధర్నా చేస్తే డాక్టర్లను నియమించారని, ఇప్పుడు నెలకు 300-400 ప్రసవాలు తెలంగాణ నవ సమాజ్ పార్టీ చేసిన పోరాట ఫలితంగానే జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా కలెక్టర్, డి.ఎం అండ్ హెచ్.ఓ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ చర్యలు తీసుకొని మెడికల్ షాప్ లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని ప్రతిపక్షాలను, ప్రజా సంఘాలను, స్వచ్ఛంద సంస్థలను కలుపుకుని పోరాటం చేస్తానని కర్ణాకర్ ప్రకటనలో హెచ్చరించారు.



## రేకొండలో వైభవంగా ఎల్లమ్మ తల్లి జాతర

చిగురుమామిడి మే 25 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలు మరియు జాతర



ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించినారు. సల్లంగా చూడు ఎల్లమ్మ తల్లి అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఇంటింటా బోనం నెత్తిన పెట్టుకుని డప్పు, చప్పుళ్ళ మధ్య శివసత్తుల పూనకాలతో గ్రామంలోని ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఎల్లమ్మ తల్లి కి ఓడిబియ్యం, నైవేద్యం సమర్పించి వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, మొక్కులు చెల్లించుకున్నారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులతో అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కంది తిరుపతి రెడ్డి, రేకొండ గ్రామ ఉప సర్పంచ్ చాడ మహిపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, గడ్డం అనిల్, కాల్వల సంతోష్, అడ్వకేట్, రెడ్డి సంఘం అధ్యక్షుడు చాడ మళ్ళా రెడ్డి, బోయిని సురేష్, ఎల్లమ్మ తల్లి గౌడ సంఘం అధ్యక్షులు పాకాల రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పరకాల కొండయ్య గౌడ్, ఏరుకొండ రమేష్ గౌడ్, పడాల లక్ష్మయ్య గౌడ్, జున్నూరి రాములు గౌడ్, పరుకాల వెంకటేశం గౌడ్, గొడిశాల బాలయ్య గౌడ్, జున్నూరీ సదానందం గౌడ్, పరకాల రమేష్ గౌడ్, పడాల శీను గౌడ్, జున్నూరి కుమార్ గౌడ్, యేరుకొండ తిరుపతి గౌడ్, గోపగోని శ్రీనివాస్ గౌడ్, గోపగోని వెంకటయ్య గౌడ్, ఏరు కొండ శ్రీనివాస్ గౌడ్, పాకాల చంద్రమౌళి గౌడ్, గోపగోని సత్యనారాయణ గౌడ్, గొడిశాల దామోదర్ గౌడ్, జున్నూరి రవి గౌడ్, పడాల మొగిలి గౌడ్, గోపగొని రాజయ్య గౌడ్, జున్నూరీ సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో హనుమజ్జయంతి వేడుకలు

ధర్మపురి మే 25 (ప్రజామంటలు): తెలంగాణ లోని ప్రాచీన పుణ్య క్షేత్రాలలో నొక టియై, పవిత్ర గోదావరి నదీ తీరాన. వెలసి, పలు దేవాలయాల సముదా యంతో అలరారుతున్న పుణ్య తీర్థ మైన ధర్మపురి క్షేత్రంలో బుధవారం హనుమజ్జయంతి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. ఆర్టీసీ, ప్రత్యేక వాహనాలలో ఏతెంచిన అశేష భక్తజనులు, ముఖ్యంగా హనుమత్ దీక్షాపరులతో ధార్మిక క్షేత్రం భక్త జనసంద్రమై, ఎటు చూసినా కాషాయ మయమైంది. అంజనీ పుత్రుడైన మారుతి శరణు ఘోషలు, జయజయధ్వనాలు, భగవన్నామ



స్మరణలు, భక్తి సంగీతాలు, వేద మంత్రాలతో సనాతన క్షేత్రంలో భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రామయ్య, సభ్యులు, సిబ్బంది శ్రమించారు. రామమందిరంలో తాడూరి రఘునా థశర్మ సాంప్రదాయ పూజనొనరించారు.



దుబాయ్ పర్యటనలో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లే గ్రామ వాస్తవ్యులు గడ్డం మహేష్, గడ్డం రమేష్ మ్యాన్ పవర్ సప్లై కోసం ఏర్పాటు చేసిన ఆఫీస్ ను ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్-స్నేహలత దంపతులు.

## రంగపేట పెద్దమ్మ తల్లి బోనాలలో పాల్గొన్న ఆరెపల్లి

మనకొండుర్ మే 25 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం రంగపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి-బోనాల జాతర మహెూత్సవాలకు హాజరయ్యి ప్రత్యేక పూజలు



నిర్వహించిన మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి మోహన్. వారితో వరంగల్ మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, రంగపేట ఎంపిటిసి రుద్రావరం ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ గోపు ఈశ్వర్ రెడ్డి, నాదం, తదితరులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయములో ప్రత్యేక పూజలు చేసిన జడ్పీ చైర్పర్సన్ దంపతులు

జగిత్యాల మే 25 (ప్రజామంటలు): హనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామికి అభిషేకము మరియు 28వ



వార్డులోని హనుమాన్ ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా జడ్పీ చైర్పర్సన్ దంపతులు దావ వసంతసురేష్. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ.... జిల్లా ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మరియు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో వార్డు మేక పద్మావతి పవన్ తదితరులు పాల్గొన్నారు.



మానకొండూర్ నియోజకవర్గంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్.

## కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్ తరలింపు

జనగామ మే 25 (ప్రజామంటలు): లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో గత వారం రోజుల పాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అందులో 124 మందికి ఆపరేషన్స్ అవసరమని నిర్ణయించారు. వీరిని గత వారం చేసుకున్న 72 మందిని బస్ లో



హైదరాబాద్ ఎం.ఎస్. రెడ్డి లయన్స్ కంటి హాస్పిటల్ కి బుధవారం తరలించారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు జైన రమేష్, జోన్ చైర్మన్ తీరుపల్లి కృష్ణా రెడ్డి, యెడమ సంజీవ రెడ్డి, కార్యదర్శి యెడమ మోహన్ రెడ్డి, తొదుపునూరి వెంకట నారాయణ, అనిత, నరేందర్ పాల్గొన్నారు.

# కొ్రాసు నెగడులా కోనసీమ !

ప్రశాంతంగా ఉండే కోనసీమ కొ్రాసు నెగడులా రగులతోంది. గతకొంత కాలంగా కొనసాగుతున్న ఆందోళనలు ఒక్కసారిగా ఉద్రిక్తతలకు దారితీయడం అవాంఛనీయం. ఆందోళనలను పట్టించుకోక పోవడం వల్ల జరిగిన అనర్థంగా దీనిని గుర్తించాలి. ప్రజల్లో ఉన్న ఆగ్రహం కట్టలు తెంచుకునే వరకు పట్టించుకోక పోవడంతో జరిగిన దారుణంగా చూడాలి. ఈ ఆందోళనల వెనక ఎవరున్నా చర్యలు తీసుకోవాల్సిందే. అయితే ప్రతి ఉద్యమం ఇలాగే పరాకాష్టకు చేరుకుంటుంది. ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఇది పరాకాష్టగానే చూడాలి. ప్రజల్లో గూడుకట్టుకుని ఉన్న ఆగ్రహం పసిగట్టలేక పోవడం పాలకుల నిర్లక్ష్యం తప్ప మరోటి కాదు. ఏ ఆందోళన చేసినా ఎందాకా అన్న తెగింపు వ్యవహారాన్ని పాలకులు అలవాటుచేసుకున్నారు. గగతకొన్ని రోజులుగా జిల్లా పేరును మార్చాలని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడి..వారిని అనునయించి ఉంటే ఇంతటి విపత్తు వచ్చేదికాదు. ప్రజలను నిర్లక్ష్యం చేయడం సరికాదని పాలకులు గుర్తించి మసలు కోవాలని కోనసీమ ఆందోళన హెచ్చరిస్తోంది. పచ్చని పొలాలతో నిత్యం కళకళలాడే కోనసీమ ప్రాంతంలో ఘర్షణలు దురదృష్టకరం. హోంశాఖ మంత్రి తానేటి వనిత టీడీపీపై ఆరోపణలు చేసేముందు క్షేత్రస్థాయిలో ముందే పరిస్థితులను బేరీజు వేయకపోవడం ఆమె వైఫల్యంగానూ చూడాలి.ప్రభుత్వ వైఫల్యాన్ని టీడీపీపైనో లేదా ఇతర విపక్షాలపైననో నెట్టడం సరికాదు. ఇది ముమ్మాటికీ పోలీసులు, ప్రభుత్వ వైఫల్యమేనని చెప్పక తప్పదు. పోలీసులు కూడా ప్రజల ఆగ్రహాన్ని అంచనావేయడంలో విఫలం అయ్యారు. గతంలో విజయవాడ లో ఉద్యోగుల ర్యాలీ సందర్భంగానూ ఇలాగే జరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో కోనసీమలో ప్రశాంతత నెలకొనేందుకు ప్రజలంతా సహకరించాలి. తగులబెట్టడాలు వంటి చర్యలు సమర్థనీయం కాదు. కోనసీమ అంటే పచ్చని అందాలకు పెట్టింది పేరు. అటువంటి ప్రకృతి అందాలకు నెలవైన ప్రాంతం రణరంగంగా మారడం సరికాదు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. నిజానికి సమస్యలను గుర్తించి చర్చలకు ఆస్కారం కలిగించి ఉంటే ఆగ్రహజ్వాలలు వచ్చేవి కావు. యుద్ధాన్ని తలపించేలా పరిస్థితి భీకరంగా మారింది. తమ ముట్టడిని కట్టడి చేసి ఉక్కుపాదం మోపారనే ఆగ్రహంతో రగిలిపోయిన ఆందోళన కారులు పెను విధ్వంసానికి దిగారు. ప్రశాంత నిరసనకు ప్రయత్నిస్తే తీరా పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రగిలిపోయారు. కట్టలు తెగిన ఆగ్రహంతో రెచ్చిపోయారు. దీంతో పోలీసులపై తెగబడ్డారు. దొరికిన వారిని దొరికినట్టు రాళ్లతో దాడి చేశారు. కనిపించిన బస్సులపై రాళ్లు రువ్వి నిప్పు పెట్టారు. ఈ ఆగ్రహ జ్వాలలు చివరకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు వ్యాపించింది. మంత్రి విశ్వరూప్ ఇంటికి నిప్పుపెట్టే వరకు దారితీసింది. అక్కడి నుంచి మరో ఎమ్మెల్యే సతీష్ ఇంటికీ పాకింది. అసలేం జరుగుతోందో.. విధ్వంసకాండ ఎక్కడకు పయనిస్తుందో తెలియని భయానక పరిస్థితులకు దారితీసింది. ఎస్పీపైనా రాళ్లదాడి జరగడంతో ఆయన గాయపడ్డారు. అర్ధరాత్రి వరకు ఈ భయానక పరిస్థితులు కొనసాగడం బహుశా కోనసీమ చరిత్రలో ప్రథమంగానే గుర్తించాలి. ఓ రకంగగా ప్రజల్లో ఆందోళన ఎటు దారితీస్తుందో పోలీసులు పసిగట్టలేకపోవడం వారి వైఫల్యం తప్ప మరోటికాదు. ఇంతగా ఉడుకుతున్న కోనసీమపై వరుణుడు కరుణించి వాతావరణాన్ని చల్లబర్చాడు. కోనసీమలో మంగళవారం రాత్రి 10.30 గంటలు దాటిన తరువాత భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణం వేడెక్కింది. ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 39 డిగ్రీలు నమోదైంది. గత నాలుగు రోజుల



నుంచి ఎండల తీవ్రతకు అల్లాడిపోతున్న ప్రజలు రాత్రి కురిసన వర్షంతో ఉపశమనానికి గురయ్యారు. ఎక్కడికక్కడే వర్షపునీరు రోడ్లపై నిలిచిపోయింది. భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ప్రజలు కొంత ఉపశమనం పొందారు. అమలాపురంతోపాటు పలుచోట్ల వర్షం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వానతో చల్లబడ్డవాతావరణం ఇలాగే కొనసాగాలి. ప్రజలు స్వాంతన చేకూరాలి. తొలుత అంబేడ్కర్ పేరు జిల్లాకు పెట్టాలని కొందరు డిమాండ్ చేస్తూ ఆందోళనలకు దిగారు. తీరా ప్రభుత్వం పేరు పెట్టాక..మరికొందరు వద్దంటూ..కోనసీమగానే కొనసాగాలన్న ఆందోళనలకు దిగారు. ఈ రెండు సందర్భాల్లోనూ ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించింది. ఎప్పుడైనా సెంటిమెంట్ వ్యవహారంతో ఆడుకోకూడదు. జిల్లాల పునర్విభజనలో ఏర్పడిన కోనసీమ జిల్లాను తరవాత కొందరి ఒత్తిడితో..ఆ పేరును డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా మార్పుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న అనూహ్య నిర్ణయం వివాదమైంది. జిల్లా పేరు మార్పు పై దళిత వర్గాలు హర్షం వ్యక్తంచేస్తుంటే మిగిలిన సామాజిక వర్గాలు వ్యతిరేకిస్తూ మంగళవారం చేపట్టిన ఆందోళన అమలాపురంలో తీవ్ర విధ్వంసా నికి దారితీసింది. గతంలో జిల్లాల పునర్విభజన చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సమయంలోనే దళితులు అంబేడ్కర్ పేరు పెట్టాలంటూ పెద్ద పెట్టున ఉద్యమం చేపట్టారు. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేయాలనే ఏకైక డిమాండుతో విజ్ఞాపన దీక్షలు, లాంగ్‌మార్చ్ పేరిట ఆందోళనలు నిర్వహిం చారు. మంత్రులు విశ్వరూప్, చెల్లుబోయిన వేణు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలిసి అంబేడ్కర్ పేరు పెట్టాలని వినతిపత్రం ఇచ్చినప్పటికీ సీఎం స్పందించలేదు. దాంతో ఫైనల్ గెజిట్‌లో కోనసీమలో జిల్లాగా పేర్కొంటూ ఉత్తర్వులిచ్చారు. ఆ తరవాత వచ్చిన విజ్ఞప్తులపై స్పందించిన ముఖ్య మంత్రి జగన్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. పేరు మార్పును వ్యతిరేకిస్తూ తొలుత సోషల్ మీడియా ద్వారా తీవ్ర స్థాయిలో ప్రచారోద్యమం చేశారు. ఆ తర్వాత గ్రామ స్థాయిలో ఉద్యమాలు మొదలయ్యాయి. నిజానికి మొగ్గదశలోనే ఈ నిరసనలు గుర్తించి మాట్లాడి వుంటే బాగుండేంది. ఇంతటి విధ్వంసం జరిగేది కాదు. ఇప్పటికైనా ఆందోళనకారులను పిలిచి మాట్లాడాలి. మరింత నష్టం జరక్కుండా చూడాలి. దీనిని రాజకీయకోణంలో కాకుండా సమస్య కోణంలో చూడాలి. విపక్షాల మీదకు నెపం నెట్టి వ్యవహరిస్తే మరింత రచ్చ కావడం ఖాయం.



## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# వేపనే ఉత్తమ చెట్టు..!

ఒక ఊరిలో రామయ్య అనే రైతు ఉండేవాడు. అతని పొలంలో ఒక మామిడి మొక్క, వేప మొక్క పక్కపక్కనే మొలిచాయి. వాటిని గమనించిన ఆ పొలం యజమాని మామిడి చెట్టుకు పాదు చేసి, ఎరువు వేసి నీళ్లు పెట్టే వాడు. ప్రతిరోజు దాని బాగోగులు చూసుకునే వాడు. వేప చెట్టును మాత్రం పెద్దగా పట్టించుకునే వాడు కాదు . తాను గొప్పదాన్ని కాబట్టి, రైతు తన పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాడనే భావన మామిడిలో కలిగింది. దాంతో తనలో కాసింత అహంకారం కూడా పెరిగింది.

కొద్ది రోజుల అనంతరం కాలక్రమేణా... ఆ రెండు చెట్లు కూడా పెరిగి పెద్దవయ్యాయి. పూలు పూచి కాయలు కాయసాగాయి. మామిడిపండ్లు మధురంగా ఉండగా, వేప పండ్లు చేదుగా ఉండేవి. ప్రతి ఒక్కరూ తన తీపి పండ్లను తింటూ ఉండటంతో మామిడికి మరింత గర్వం పెరిగిపోయి పక్కనే ఉన్న వేప తో మాట్లాడటమే మానేసింది . అది గమనించిన వేప " మామిడి గారు ఏమిటి? ఇటీవల నాతో మునుపటిలా స్నేహం చేయకుండా బొత్తిగా మాట్లాడడం లేదు...? అని అడిగింది.

" నాకు... నీకు ఏమి పోలిక... మధురమైన పండ్లను ఇచ్చే వృక్షాన్ని నేను. నీ పండ్లను జనం కనీసం వాసన కూడా చూడరు. నీవు నా కంటే తక్కువ దానివి. నీతో నాకు పనేంటి? అని గర్వంగా, వెకిలిగా పలికింది మామిడి.

" నీవి తీయగా ఉన్నంత మాత్రాన గొప్పదానివని మురిసిపోకు. నా విత్తనాలకు కూడా మంచి గిరాకీ ఉందని ప్రజలు ఏరుక పోతున్నారు తెలుసా..! అయినా నీలాంటి అహంకారితో స్నేహం అవసరం లేదులె..!"అంది వేప.

అలా మామిడి,వేప రోజూ వాదులాడు కోవడం మధ్యలో నిటారుగా పెరిగిన కొబ్బరి చెట్టు విన్నది. వాటి మాటలకు చిర్రెత్తిపోయి, "మీ వాదులాట ఆపండి!నేను వినలేక పోతున్నాను" అంది.

అదేమిటి కొబ్బరి గారు...!. అలా విసుక్కుంటారు. మా ఇద్దరిలో "ఉత్తమ చెట్టు" ఎవరమో తేల్చుకోలేక పోతున్నాము.పోనీ, కనీసం మీరైనా చెప్పండి." మాలో ఎవరు గొప్పో.."! దాంతో ఈ గొడవ తీరిపోతుంది. ఎవరి మానాన వాళ్ళం బతుకుతాం ". అని మామిడి, వేప వేడుకున్నాయి.

పిచ్చి మొఖాల్లారా.... ఒకరు గొప్పేంమిటి? మరొకరు తక్కువ ఏమిటి? మన చెట్లు దేనికవే గొప్పవి. ప్రతిదీ ఏదో ఒక భాగం మానవాళిక ఉపయోగపడుతూనే



వుంటది. మీ వాదులాట మానుకోండి. అని సుతిమెత్తగా మందలించింది కొబ్బరి.

కానీ తమలో ఉత్తమ చెట్టు ఎవరో తేల్చి చెప్పమని నిలదీసింది మామిడి." సరే..! అంతగా అడుగుతున్నావు కాబట్టి చెబుతున్నాను, చెప్పినంక బాధపడొద్దు సుమా!" అంది కొబ్బరి.

అలాగే... అని తలలూపాయి మామిడి,వేప చెట్లు.

' నా దృష్టిలో "వేప ఉత్తమ చెట్టు" ' అని చెప్పింది కొబ్బరి. అదెట్లా? ఎలా చెప్పగలవు? గుర్రుగా ప్రశ్నించింది మామిడి.

తియ్యటి మామిడి పండ్లు తినడానికి అందరూ ఇష్టపడతారు. తిన్న వారికి రుచిని, తీపిని ఇవ్వగలవు . కానీ వేపపండ్లు చేదుగా ఉండి, ఎవరూ తినడానికి ఇష్టపడకపోయినా, వేప పండ్లలో ఎన్నో ఔషధ గుణాలు కలిగి వ్యాధులను నయం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. అంతే కాకుండా వేప ఆకు గానీ, చెక్క గానీ, కలప గానీ, వేప చెట్టు గాలి కానీ.... ఇలా ప్రతి ఒక్కటి ప్రాణ రక్షణ కొరకు దోహదపడే వేపను " ఉత్తమ చెట్టుగా " నిర్ణయించాను. ఇక మీ ఇష్టం అంది కొబ్బరి.

అదేం లేదు... నీకు నేనంటే అసూయ, అందుకే అలా చెప్పావు అన్నది కోపంగా మామిడి.

ఇలా కొంతకాలం సాగిపోయినంక , మామిడి చెట్టుకు అంతుపట్టని వేరు పురుగు తెగుళ్లు, చీడ పీడలు సోకాయి. దానితో ఆకులు, కాయలు రాలిపోసాగాయి. కొమ్మలు కూడా అక్కడక్కడ ఎండి పోసాగాయి. పరిస్థితి గమనించిన రైతు వేప చెట్టు కింద ఉన్న వేప కాయలను దంచి పొడి చేసి , ఆ పిండిని మామిడి చెట్టు మొదట్లో పెద్ద పాదు తవ్వి తీసి వేశాడు. రెండు మూడు రోజుల్లోనే మామిడి చెట్టుకు పట్టిన పురుగు నశించి , తిరిగి ఆరోగ్యంగా తయ్యారైంది.

అప్పుడు గానీ..., తేరుకున్న మామిడికి కనువిప్పు కలిగింది. కొబ్బరి చెట్టు చెప్పినట్లు... తీపి ఇవ్వడమే కాదు, "ఆరోగ్యం ఇవ్వడం గొప్ప" .. అన్న విషయం తెలుసుకుని వేపనే ఉత్తమ చెట్టుగా అంగీకరించింది. ఇక మళ్లీ అప్పటినుండి వేప చెట్టుతో మామిడి చెట్టు తిరిగి స్నేహాన్ని కొనసాగించింది.

కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి,
9441561655

# ఉక్రెయిన్ తూర్పు ప్రాంతాల్లో రష్యా విధ్వంసం

**డాన్ బాస్, లుగాన్స్క్ లను ఆక్రమించెందులు రష్యా ప్రయత్నం**
**కీలకమైన నగరాలపై బాంబులు, క్షిపణులతో దాడి**

లుగాన్స్క్,మే25: రష్యా ఉక్రెయిన్ పై దండయాత్ర ప్రారంభించి మూడు నెలలు కావస్తోంది. అయినా యుద్ధంలో వెనక్కి తగ్గడం లేదు రష్యా. ఉక్రెయిన్ తూర్పు ప్రాంతాలే లక్ష్యంగా విధ్వంసం సృష్టిస్తోంది. గతంలో రాజధాని కీవ్ ను హస్తగతం చేసుకుందామని అనుకున్న రష్యా బలగాలకు ఎదురొడ్డి పోరాడింది ఉక్రెయిన్. కీవ్ ను స్వాధీనం చేసుకోవడం కుదరకపోవడంతో రష్యా, ఉక్రెయిన్ తూర్పు భాగం నుంచి మళ్లీ యుద్ధాన్ని మొదలు పెట్టింది. డాన్ బాస్, లుగాన్స్క్ ప్రాంతాలను ఆక్రమించుకునేందుకు రష్యా ప్రయత్నిస్తోంది. దీంట్లో భాగంగానే కీలకమైన నగరాలపై బాంబులు, క్షిపణులతో దాడి చేస్తోంది. పారిశ్రామిక నగరమైన సెవెరోడోనెట్స్క్ పై రష్యా తీవ్రంగా దాడి చేస్తోంది. రష్యా, తూర్పు ప్రాంతంలో ఉన్న ప్రతీ దాన్ని ధ్వంసం చేస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్ స్కీ అన్నారు. రష్యా దాడుల్లో వేలాది మంది ఉక్రెయిన్ ప్రజలు చనిపోగా.. వారందరికి నివాళులు అర్పించారు. ప్రపంచం నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు అందివ్వాలని కోరాడు. ఇప్పటికే రష్యా రక్షణ మంత్రి సెర్గీ ఉక్రెయిన్‌తో దీర్ఘకాలిక యుద్ధానికి రష్యా రెడీగా ఉందని హెచ్చరించాడు. రష్యా తూర్పు ప్రాంతమైన డాన్ బాస్ ను పూర్తిగా హస్తగతం చేసుకోవాలని చూస్తోంది. ఈ ప్రాంతం రష్యా వేర్పాటువాదులకు నిలయంగా ఉంది. ఇదిలా ఉంటే ఉక్రెయిన్ లో శరణార్థి సంక్షోభం కూడా ఎక్కువ అవుతోంది. యుద్ధం వల్ల లక్షలాది మంది ఉక్రెయిన్లు సొంత దేశాన్ని వదిలి యూరప్ లోని రొమేనియా, పోలెండ్ దేశాలకు వలస వెళ్తున్నారు. ఐక్య రాజ్య సమితి నివేదిక ప్రకారం ఇప్పటి వరకు 6 మిలియన్ల మంది ఉక్రెయిన్ ను వదిలారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం పుతిన్ అనారోగ్యంతో యుద్ధాన్ని నికోలస్ పెత్రుషేవ్ పర్యవేక్షిస్తున్నారు. పుతిన్ కంటే ఈయన మరింత డేంజరస్ పాశ్చాత్య దేశాలు చెబుతున్నాయి. రాబోయే కాలంలో మరింతగా ఉక్రెయిన్ పై దాడులు పెరిగే అవకాశం ఉంది. రష్యా %--% ఉక్రెయిన్ యుద్ధంలో ఎంతటి మారణహోమం జరిగిందో తెలిపే మరో ఘటన ఉక్రెయిన్‌లో వెలుగుచూసింది. రష్యా దాడిలో పూర్తిగా ధ్వంసమైన మరియపోల్‌లో శిథిలాలను తొలగిస్తున్న క్రమంలో ఓ అపార్ట్‌మెంట్ సెల్లార్ లో భరించలేని దుర్గంధం వెలువడింది. దాంతో లోపలికి వెళ్లి చూసిన అధికారులు అక్కడి దృశ్యాలను చూసి నిశ్చేష్టులయ్యారు. దాదాపు 200 వరకు మృతదేహాలు కుళ్లిన స్థితిలో కనిపించాయి. మేరియుపోల్ నగరంలో దాదాపు 21,000 మంది చనిపోయారనీ, ఈ ఘోరాలు బయటపడకుండా చూడడానికి సంచార దహనవాటికలను తీసుకురావడంతో పాటు సామూహిక పూడ్చివేతలను రష్యా చేపడుతోందని ఉక్రెయిన్ ఆరోపించింది.. రష్యా సైనికులు డాన్‌బాస్ ప్రాంతంలో ముమ్మర దాడులు కొనసాగించారు. సీవియెరోదొనెటస్క్, చుట్టుపక్కల నగరాలను చుట్టుముట్టి, దిగ్బంధం చేయడానికి బలగాలను మోహరించారు. స్విట్లోడార్స్క్ పట్టణాన్ని రష్యా సేనలు స్వాధీనపరచుకున్నాయి.

# అపర ఏకాదశి




వైశాఖ బహుళ ఏకాదశిని అపర ఏకాదశి, సిద్ధ ఏకాదశి, జలకృత ఏకాదశి, అజల ఏకాదశి, భద్రకాళి ఏకాదశి అని వివిధ పేర్లతో పిలుస్తారు. ఏడాదిలో పదిహేను రోజులకు ఓసారి వచ్చే ఏకాదశి తిథికి ప్రత్యేకతను కల్పిస్తూ... ఏడాది పొడవునా ఉండే ఒకో ఏకాదశికి ఒకో పేరు పెట్టడం జరిగింది. వైశాఖ బహుళ ఏకాదశిని 'అపర ఏకాదశి' అని పిలుస్తారు. ఈ రోజును కొన్ని ఉత్తరాది రాష్ట్రాల్లో 'భద్రకాళి జయంతి'గా జరుపుతారు. దక్షయజ్ఞ సమయంలో శివుని భార్య సతీదేవి... తనకు జరిగిన అవమానాన్ని తట్టుకోలేక, అగ్నికి ఆహుతి అయిపోతుంది. ఆ సమయంలో ఉగ్రుడైన పరమేశ్వరుడు, తన జటాజూటం నుంచి భద్రకాళిని సృష్టించాడు. దుష్టసంహారం చేసే భద్రకాళి, అమ్మవారి ఉగ్రరూపాన్ని తలపించినా... భక్తులకు మాత్రం శాంతమూర్తే! ఆ తల్లి ఈ రోజునే అవతరించిందని ఆ ఓ నమ్మకం. అందుకే ఈ రోజు భద్రకాళి పూజ జరుగుతుంది. ఒడిషాలో జలకృద ఏకాదశి పేరిట జగన్నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చాలా చోట్ల అపర ఏకాదశి పేరుతో విష్ణుమూర్తి ఆరాధన జరుగుతుంది. ఈ రోజు ఉపవాసం ద్వారా విష్ణువు మాత్రమే కాక, లక్ష్మి దేవి కూడా అనుగ్రహించి, అన్ని బాధలు, అడ్డంకులను తొలగిస్తుందని భక్తుల విశ్వాసం. అపర ఏకాదశి యొక్క గొప్పతనాన్ని శ్రీకృష్ణుడు స్వయంగా పాండు రాజు పెద్ద కుమారుడు ధర్మరాజుకు వివరించినట్లు బ్రహ్మాండ పురాణం చెపుతున్నది. ఈ ఏకాదశి వ్రతాన్ని ఆచరించే వ్యక్తి వారి పుణ్యకార్యాల వల్ల చాలా పేరు పొందుతారని కూడా శ్రీకృష్ణుడు పేర్కొన్నాడు. అపర ఏకాదశి పాపపుణ్యాల చెట్లతో నిండిన పూర్తిగా పరిపక్వమైన అడవిని నరికివేసే గొడ్డలి, ఇది కట్టెలు కాల్చినట్లు పాపాలను దహించే అడవి మంట లాంటిది. కార్తీక సమయంలో పుష్కర-క్షేత్రంలో ప్రతిరోజూ మూడుసార్లు స్నానం చేయడంబీ సూర్యుడు మకర రాశిలో ఉన్నప్పుడు మాఘ మాసంలో ప్రయాగలో స్నానం చేయడంబీ శివ-రాత్రి సమయంలో వారణాసిలో శివుడికి సేవ చేయడంబీ గయలో ఒకరి పూర్వీకులకు పితృ కర్మలు ఆచరించడంబీ బృహస్పతి సింహరాశి సంచార సమయంలో పవిత్ర గౌతమీ నదిలో స్నానం చేయడంబీ కేదారనాథ్ వద్ద శివుని దర్శనంబీ సూర్యుడు కుంభ రాశిని సంక్రమించి నప్పుడు బద్రీనాథ్‌ను దర్శించడంబీ కురుక్షేత్రంలో సూర్యగ్రహణం సమయంలో స్నానం చేయడం, మరియు ఆవులు, ఏనుగులు, బంగారాన్ని దానధర్మంగా ఇవ్వడం... అపర ఏకాదశి వ్రతాన్ని ఆచరించిన వారికి పై పుణ్యకార్యాలు చేయడం వల్ల కలిగే పుణ్యమంతా లభిస్తుందని శ్రీకృష్ణుడు ధర్మరాజుకు వివరించినట్లు పురాణాలు చెపుతున్నాయి. అపర ఏకాదశి కఠోరమైన వ్రతాన్ని ఆచరించి, విష్ణుమూర్తిని భక్తితో పూజించడం ద్వారా పాపాలన్నీ తొలగి పోతాయి. అపర ఏకాదశి ఉపవాసం ఉంచడం ద్వారా కూడా మోక్షాన్ని పొందవచ్చు. ఈ దినంవిష్ణు సహస్రనామం పారాయణం, జపం, ఉపవాసం, జాగరణ, దానధర్మాలు చేయడం అత్యంత ప్రతిఫలదాయకంగా పరిగణించ బడుతాయి. విష్ణువుకు ప్రీతికరంగా ఈరోజు మనం అపర ఏకాదశి ఉపవాస వ్రతం చేస్తే ఆరోగ్యం, మానసిక ఆనందం చేకూరుతాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# కోనసీమలో నిఘా వైఫల్యం

అమలాపురం,మే25: ఏ పేరువద్దు.. కోనసీమ ముద్దు.. అంటూ చేపట్టిన ఆందోళన అదుపు తప్పింది. సామాజిక వర్గాల ఆందోళనగా కోనసీమ ఆందోళన తీవ్రరూపం దాల్చడం ఆందోళన కలిగించే అంశం.పేరు మార్పును వ్యతిరేకిస్తూ కోనసీమ జేఏసీ పేరిట మరో ఉద్యమం మొదలైంది. అదే పేరును ఉంచాలని కోరుతూ వ్యక్తిగతంగా వినతిప త్రాలు ఇచ్చేందుకు గ్రామాల వారీగా ఆందోళనలు ప్రారంభ మయ్యాయి. దీనిలో భాగంగా మంగళవారం భారీ ప్రదర్శనగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు పిలుపునిచ్చారు. పోలీసులు ఈ ర్యాలీకి అనుమతి ఇవ్వకుండా భారీ భద్రత ఏర్పాటుచేసి అడుగడుగునా అడ్డగించడంతో ఉద్యమం అదుపు తప్పి విధ్వంసానికి కారణమైంది. ప్రశాంతంగా ఉండే కోనసీమ భగ్నమైంది. సామాజికవర్గాల వార్ ప్రారంభానికి జిల్లా పేరు మార్పే వేదికైంది. జిల్లాల విభజనలో భాగంగా తూర్పుగోదావరి నుంచి కోనసీమ జిల్లాను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. కానీ కోనసీమకు అంబేడ్కర్ జిల్లాగా నామకరణం చేయాలని మార్చి, ఏప్రిల్‌లో తీవ్రస్థాయిలో ఉద్యమాలు జరిగాయి. కానీ విభజన తర్వాత ప్రభుత్వం అంబేడ్కర్ జిల్లా పేరును పక్కనపెట్టి కేవలం కోనసీమ జిల్లాగానే అధికారికంగా కొనసాగించింది. దీనికి నిరసనగా కోనసీమ జిల్లావ్యాప్తంగా పలు దళిత సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. మంత్రులు, ఎమ్మెల్యేల ముట్టడికి దిగాయి. దీంతో ఆందోళనలు, నిరసనలకు తలొగ్గిన ప్రభుత్వం కోనసీమ జిల్లాను బీఆర్ అంబేడ్కర్ జిల్లాగా పేరు మార్చుతూ ఈనెల 18న ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేసింది. దీంతో ఒక వర్గం సంబరాలు చేసుకోగా, మరో సామాజికవర్గం ఆందోళనలకు దిగింది. కోనసీమ జిల్లాగా మాత్రమే పేరు కొనసాగించాలంటూ ఉద్యమానికి సిద్ధమైంది. అదే సమయంలో ఈనెల 19న తెల్లవారు జామున అయినవిల్లి మండలం శానపల్లి లంకగ్రామంలో స్థానిక ప్రజలు, కొందరు వైసీపీ నేతలు సీఎం జగన్‌కు వ్యతిరేకంగా ఆందోళన లకు దిగారు. జగన్ దిష్టిబొమ్మను దహనం చేసి శవయాత్ర నిర్వహించడం కలకలం రేపిం ది. తిరిగి ఈనెల 20న కోనసీమ జిల్లా పేరును కొనసాగించాలంటూ జేఏసీ నేతలు అమలాపురం కలెక్టరేట్ ముట్టడికి అయిదు వేల మంది వరకు తరలివచ్చారు. అదే సమయంలో పోలీసులు వీరిని నియంత్రించారు. అయినా పోలీసులను కాదని కలెక్టరేట్‌ను ముట్టడించారు. దీంతో అప్పటి నుంచి కోన సీమ జిల్లా పేరు కొనసాగించా లంటూ ఆందోళనలు చేసేవారిని పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ లు చేయడం మొదలుపెట్టారు. జిల్లా పేరు కొనసాగించాలని కోరుతూ జేఏసీ మంగళవారం కలెక్టరేట్‌కు ర్యాలీ చేపట్టగా, అది ఇలా అదుపు తప్పింది. పోలీసులకు సరైన అంచనా లేకపోవడం వల్లే పరిస్థితి తప్పినట్టుగా కనిపిస్తోంది. పోలీసు ఉన్నతాధికా రులకు కోనసీమ పరిస్థితుల పట్ల అవగాహన లేకపోవడం, స్థానిక అధికారులకు ప్రజలతో సంబంధాలు కొరవడడంతోపాటు నిఘావర్గాలు నిద్రావస్థలో ఉండడం వెరసి అమలాపురంలో మంగళవారం జరిగిన అల్లర్లకు పరోక్షంగా కారణమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్తగా అమలాపురం కేంద్రంగా జిల్లా ఆవిర్భవించడంతో పోలీసు అధికారులు వివిధ ప్రాంతాలకు చెందిన వారిని ఇక్కడ నియమించారు. చాలామంది పోలీసు అధికారులకు కోనసీమ పూర్వపు పరిస్థితులపై అవగాహన లేదు. దీనికితోడు గ్రామీణ ప్రాంతాల్లో ఏం జరుగుతుందనే నిఘా సమాచారం రాబట్టుకోవడంలో పోలీసులు పెద్దగా దృష్టి సారించలేదు. వీటన్నింటి పర్యవసానమే అమలాపురంలో ఆందోళనల తీవ్రతకు పరోక్షంగా కారణమయ్యారు. అయితే పోలీసులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడంలో వైఫల్యం చెందారు. కొద్దిమందిని అదుపులోకి తీసుకుని స్టేషన్లకు తరలించడంపైనే దృష్టి పెట్టారు తప్ప భారీ మొబలైజేషన్ అవుతున్న ప్రాంతాలపై వారికి అవగాహన లేకపో వడంతో పట్టించుకోలేదు. సరిగ్గా ప్రకటించిన సమయానికే ఆందోళన కారులు వివిధ మార్గాల గుండా రోడ్డెక్కి సినిమా ఫక్కీలో వేలాదిగా ర్యాలీ చేశారు. జనసమీకరణ ప్రాంతాలను విస్మరించడం వల్లే నిరసన ర్యాలీకి భారీగా ప్రజలు సమీకృతలయ్యారు. నిఘా వైఫల్యం అడుగడుగునా కనిపించింది. ముందుగా వ్యాపార సంస్థలను మూయించి వేసినప్పటికీ సమీప ప్రాంతాల పరిస్థితులను అంచనా వేయడంతో వైఫల్యం చెందారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసుల మధ్య సమన్వయ లోపం కొంత తలెత్తింది. దీనికితోడు ఉద్యమకారులతో ఉన్నతాధికారులు ముందస్తు సమావేశం నిర్వహించి వారికి తగు సూచనలుగాని, హెచ్చరికలుగాని చేస్తే పరిస్థితి కొంత అదుపులో ఉండేదని భావిస్తున్నారు. ప్రశాంతమైన అమలాపురంలో వర్గాల మధ్య చిచ్చుపెట్టేందుకు కొంతమంది సంఘవిద్రోహశక్తులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అల్లర్లను ప్రోత్సహించేవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

# సాంస్కృతికోద్యమం - సవాళ్ళు

దేశంలో ఏదో ఒక చోట మత విద్వేషాలను రెచ్చ గొడుతూ దాడులకు పాల్పడుతున్న సంఘటనలు గతంలో ఎన్నడూ లేనంతగా ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతున్నాయి. మత శక్తులు సాంస్కృతిక సైన్యాలుగా ఏర్పడి విషబీజాలు నాటుతున్నాయి, హత్యలకు తెగబడే బరితెగింపులకు దిగుతున్నారు. మహారాష్ట్రలో హేతువాది నరేంద్ర దబోల్కర్ ను, వామపక్ష వాది గోవింద్ పన్సారేను, కర్ణాటకలో అభ్యుదయవాది 77 సంవత్సరాల వయోవృద్ధుడు ప్రముఖ సాహితీవేత్త కల్బుర్గి హత్యలు అభ్యుదయ విప్లవ శక్తులకు హెచ్చరికలుగా ప్రమాద ఘంటికలు మ్రోగుతున్నాయి. ఈ మతోన్మాద శక్తులు తనకు ఎదురు మాట్లాడే ఎంతటివారినైనా మట్టు పెట్టుతామని బహిరంగ ప్రకటనలు చేసే ఉన్మాదానికి ఎగపడుతున్నాయి. ఈ పరిణామం వామపక్ష సాంస్కృతిక శక్తులకు సవాలుగా నిలిచింది. విశ్వ హిందూ పరిషత్ రాష్ట్రీయ స్వయంసేవక్ బజరంగదళ్ వంటి సంస్థలు వారి కార్యక్రమాలు వేరువేరుగా ఉన్నా కార్యాచరణలో ఒకరికి ఒకరుగా ఉంటారు. వామపక్ష సాంస్కృతిక శక్తులు చీలిపోయి వేరువేరుగా ఉండటంతో మతోన్మాద సంస్కృతిక శక్తులు ఈ మధ్యకాలంలో విపరీత పోకడలతో ముందుకొస్తున్నాయి. ఈ పరిణామం కవులకు, కళాకారులకు, రచయితలకు, ప్రజాస్వామిక మేధావులకు, సామాజిక కార్యకర్తలకు, భావప్రకటనా స్వేచ్ఛకు, వ్యక్తి స్వేచ్ఛకు, ప్రజాస్వామిక లౌకిక విలువలకు, పౌర హక్కులకు ప్రమాదం పొంచి ఉందని మనం గ్రహించి, వామపక్ష సాంస్కృతిక సైన్యాలు ఐక్యంగా ముందుకు రావాలసిన చారిత్రక అవసరాన్ని గుర్తించాలి. మనువాద పునాదుల మీద కోటాను కోట్లకు పడగెత్తిన ఆధిపత్య కులాలు సంపన్న వర్గాలు కోట్లాది రూపాయలు ఖర్చుతో మత సాంస్కృతిక శక్తులను పెంచి పోషిస్తున్నాయి. వారి ఆధిపత్యాన్ని సంపదను కాపాడుకోవడానికి మనువాద సంస్కృతిని రక్షించుకోవడానికి సాంస్కృతిక కార్యకర్తలను పోషించుకుంటూ ఆధిపత్య కులాల నుండి వచ్చిన వారికి కీలక బాధ్యతలు ఇచ్చి సామాన్య ప్రజల నుండి వచ్చిన వారిని నామమాత్రపు బాధ్యతలు ఇచ్చి కార్యకర్తలుగా వారి చెప్పుచేతుల్లో ఉంచుకుంటున్నారు. బలమైన సాంస్కృతిక నిర్మాణంలో మత సంస్థలు ఉన్నాయి.



ప్రత్యామ్నాయ సంస్కృతిని నిర్మించాలని దోపిడీ లేని సమాజాన్ని నిర్మించాలని అహర్నిశలు కృషి చేస్తున్న వామపక్ష సాంస్కృతిక సంస్థలు వారి పురోగమనంలో అనేక అడ్డంకులు ఎదుర్కొంటూ క్రమేణా ఆయా సంస్థలు తమను తాము నిలబెట్టుకుని పరిస్థితుల్లో ఎదురీదుతున్నాయి. ప్రజా చైతన్యం కోసం పనిచేసే కళా సంస్థలకు ముందుగా ఎదురయ్యే సమస్య కళాబృందాల నిర్మాణం, అభ్యుదయం ఎడల అవగాహన, కలిసి పనిచేసే మనస్తత్వం, జీవన భృతి, అంకితభావం తదితర సమస్యలు ముందుకు వస్తాయి. సమన్వయ పరుచుకుని ముందుకు నడిపించడమే కళారంగంలో నాయకుని పాత్ర. అవసరానికి తగినంత ఆర్థిక పరిపుష్టి ఒక సమస్యే. అనిచివేతకు వివిధ రకాల ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పనిచేసే సేవా దృక్పథం ఉన్న కళాకారులు లేకపోవటం సమస్యే అవుతుంది. ఉన్న కళాకారులకు శిక్షణలు ఇచ్చి వారిలో నైపుణ్యం పెంచకపోవడం, కళాకారుల్లో ఉండే ప్రతిభను అంచనాలు మించి వేయటం, లోపాలను సమర్థించుకోవడం, ఆధిపత్య భావజాలంతో నిర్వాహకులు ఉండటం వంటి సమస్యలు కళా సంస్థలు ముందుకు వెళ్లకుండా ప్రబంధ కంగా మారుతాయి. పైకి పటాటోపం కనిపించినా లోపల పై సమస్యలన్నీ ప్రచ్ఛన్న యుద్ధానికి దారితీసి క్రమేణా రసాభాసగా మారి పోయి, కళాకారులను దూరం చేసుకునే స్థితికి దారితీస్తాయి. అవసరానికి అంకితభావానికి మధ్యన జరిగే అంతర్యుద్ధం ముందుకు వచ్చి, క్రమేణా నిర్మాణ సమస్యలుగా మన ముందుకు వస్తాయి.

ప్రజల కోసం పనిచేసే అభ్యుదయ సాంస్కృతిక సంస్థలలో పీడిత సామాజిక వర్గాల నుండి కళాకారులు అత్యధికంగా ఉంటారు. జరిగే ఉద్యమాలు రానున్న మార్పు తమ కోసమేనన్న అంకితభావంతో ఉంటారు. వీధి ప్రచారం మొదలుకొని అన్ని రకాల ప్రదర్శనలలో అన్నింటా తామై ఉంటారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీరికి నాయకత్వం వహించేవారు, ఈ సామాజిక వర్గాల నుండి నాయకత్వం ఉండకపోవడం పురోగమనానికి అవరోధమే. ఏ నినాదం వెనక "ఏ వర్గ ప్రయోజనాలున్నాయో తెలుసుకో లేనంత కాలం మోసపోతూనే ఉంటాము" అనే నానుడి ఎంత నిజమో, మనువాద భావజాలానికి అన్ని రకాల ఆధిపత్య లకు వ్యతిరేకంగా నిలబడి, సకల కళలను ఆయుధాలుగా చేసుకుని అణచివేతకు గురైన సామాజిక వర్గాలకు చెందిన కళాకారులు ఐక్యంగా నిలబడి, పోరాడి గెలవడం ఐక్య పోరాటాల అవసరం అంతే నిజమని గ్రహించాలి. ఈ పోరాటంలో ఆధిపత్య అభ్యుదయ వాదులు కూడా కలిసి వస్తారు. అనివార్యంగా నైనా సామాజిక అణచివేత వర్గాల నాయకత్వాన్ని అంగీకరిస్తారు.

ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించడానికి, ప్రారంభించిన సంస్థలు





కొనసాగడానికి, కొనసాగించిన సంస్థలు మరింత సమరశీలత పొందడానికి, కళాసైనికులైన కార్యకర్తల అవసరం మొదట్లో చెప్పుకున్నట్లుగా, ఈ కళా సైనికులంతా సామాజికంగా పీడిత వర్గాలనుండి నాయకత్వం పాత్ర వహించినపుడే, సామాజిక న్యాయానికి, సాంస్కృతికోద్యమంలో సమరశీల ప్రజా చైతన్యం, సామాజిక అణచివేత ఎదిరించే కళారూపాలు చూడగలుగుతాము. కళారంగంలో కార్యకర్తల స్థాయి నుండి నాయకత్వ స్థాయి వరకు సామాజిక అణచివేత వర్గాలనుండి ఉండాలని ఎందుకు కోరుకుంటున్నాము. "కూటికి పేదలైన కులానికి పేదను కాను అని అగ్రకుల దురహంకారాన్ని ప్రదర్శించే పేదవాడు", "కూటికి కులానికి పేదనుకానని విర్రవీగే అగ్రకుల ధనికుడు", వీరిద్దరూ ఒకే కుల చట్రంలో,కులాధిక్య భావానికి లోబడి కుల వలయంలోనే తమ వర్గ ఆధిపత్యాన్ని అస్తిత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ మధ్య కాలంలో సామాజిక పరిశోధకుల సర్వేలు ఏం రుజువు చేస్తున్నాయి. అగ్ర కులాల్లో అత్యధికులు ధనికులుగా,అణగారిన కులాల్లో అత్యధికులు పేదలుగా, అట్టడుగు కులాల వారంతా దాదాపు దరిద్రులుగా మారడంలో, వర్గం పై కుల ప్రభావం ఎంతగా ఉందో స్పష్టం చేస్తున్నాయి. ఈ దేశంలో వర్గానికి కులాతీతమైన సొంత అస్తిత్వం లేదన్న వాస్తవం మనం గమనించాలి. వర్గ పోరాటం పై చూపే అత్యుత్సాహాన్ని సామాజిక పోరాటం పై చూపకపోగా అభ్యుదయ శక్తులకు కాలక్షేపం లాంటి కళా ప్రదర్శనలు ఇచ్చి, కొన్ని అభ్యుదయ కళా సంస్థలు బాధ్యతల్లో ఉంటున్నాం అనిపించుకుంటున్నారే తప్ప, సామాజిక అణచివేతను ప్రశ్నించే, నిలదీసే కళాప్రదర్శనలు ఇవ్వలేకపోతున్నారు. ఎంత అభ్యుదయ కాముకులైనా తాను వచ్చిన వర్గ లక్షణాలు, సామాజిక ఆధిపత్య పోకడలు ప్రతి మనిషిలో చివరకు ఉంటాయని పుచ్చలపల్లి సుందరయ్య గారు ఆనాడే చెప్పారు. అందుకే సామాజికంగా అనగారిన వర్గాల నుండి కళారంగంలో కళాసైనికులైన నిపుణులైన కార్యకర్తలు అవసరం.

సామాజిక అసమానతలను ప్రశ్నిస్తూ బెదిరిస్తూ నినదిస్తున్న కాలం ఇది. వర్గ పోరాటాలలో రాటుదేలిన కళాకారులూ, సామాజిక పోరాటాలనూ తలకెత్తుకుంటున్నారు. సామాజిక మార్పును ఆశించే కళాకారులు ఇప్పుడు రెండువైపులా పదునున్న ఖడ్గాలై కదలాలి. వర్గ పోరాటాన్ని విశ్వసించే కళాకారులు సామాజిక పోరాటాలను, సామాజిక పోరాటాలను విశ్వసించే కళాకారులు వర్గపోరాటాన్ని జమిలీ పోరాటాలుగా ప్రజలను చైతన్యపరిచే మహత్తర కార్యం కళాకారుల మీద ఉంది. సామాజిక ఉద్యమాలు తలెత్తినపుడల్లా గొంతెత్తిన కళాకారులకు ఆశ చూపటం, లేదా అణచివేయడం పాలకుల తీరు మొదటి నుండి మనం వింటున్నదే చూస్తున్నదే. పాలకుల వైపా ?ప్రజల వైపా?..మనకు మనమే ప్రశ్న వేసుకొని చరిత్ర నిర్మాతలమవుదాం అనుకునే వాళ్ళు కొందరయితే, పాలకుల ప్రాపంచిక సౌఖ్యాల కోసం ప్రాకులాడేవారు కొందరు. శ్రీనాధుని వారసులు కొందరైతే, సుద్దాల హనుమంతు వారసులు కొందరు. చెరబండరాజులమై చైతన్యం రగిలిద్దాం. సుద్దాల హనుమంతు వారసులమై, బండెనక బండి గట్టి పయనిద్దాం.



వ్యాసకర్త:
సాంబరాజు యాదగిరి
జనగామ – 93460 18141



## కర్ణాటక కమిషన్‌తో తెలంగాణ బి.సి. కమిషన్ భేటీ

హైదరాబాద్ మే 25 (ప్రజా మంటలు) : సామాజిక, విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాలు, సంప్రదాయ వృత్తులలో బి.సి. ల వాస్తవిక జీవన స్థితిగతులను, వెనుకబాటు తనాన్ని, నిర్దిష్టంగా సమాచారాన్ని సేకరించడానికి తెలంగాణ బి.సి. కమిషన్ కసరత్తు ను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా బుధవారం నాడు కర్ణాటక బి.సి. కమిషన్ తో సుదీర్ఘంగా సమావేశం అయ్యింది.
తెలంగాణ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు సారధ్యం లో సభ్యులు సి.హెచ్. ఉపేంద్ర, శుభప్రధ్ పటేల్ నూలి, కె. కిశోర్ గౌడ్ ల బృందం, కర్ణాటక బి.సి. కమిషన్ చైర్మన్ జయప్రకాశ్ హెగ్డే, సభ్యులు రాజశేఖర్ బి.ఎస్., కళ్యాణ్ కుమార్ హెచ్.ఎస్., సువర్ణ కె.టి., అరుణ్ కుమార్, శ్రీమతి శారద నాయక్, సభ్య కార్యదర్శి కె.ఎ. దయానంద్, ఐ.ఎ.ఎస్. ల తో సమావేశం అయ్యారు, సుదీర్ఘ సమాలోచనలు చేశారు.
గత కర్ణాటక బి.సి. కమిషన్లు అయిన హవనూర్, వెంకట స్వామి, కాంతారాజ మున్నగునవి చేపట్టిన సమగ్రసర్వే పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బి.సి. రేజర్వేషన్ల కొనసాగింపులో సుప్రీమ్ కోర్టు నిర్దేశించిన "త్రిబుల్ టెస్ట్" కొలమానాల నేపధ్యంగా ఇరు కమిషన్లు ప్రత్యేకంగా చర్చించాయి. ఉత్పన్నమైన న్యాయపరమైన సమస్యలు, కార్య క్షేత్రం లో ఎదుర్కున్న ఇబ్బందులను, ఇతరత్ర అంశాలపై వివరాలను సేకరించారు.
పరిష్కార మార్గాలను అడిగి తెలుసుకున్నారు. గత కర్ణాటక కమిషన్లు రూపొందించిన మెథడాలజీ, ప్రశ్నావళి, అవలంబించిన పద్దతులపై ఆరా తీశారు. ఇందుకు సంబంధించిన అన్ని పత్రాలను, ఉత్తర్వులను, చట్టాలను, కర్ణాటక బి.సి. కమిషన్ నుండి సేకరించారు. మరో 3 రోజుల పాటు తెలంగాణ బి.సి. కమిషన్ చైర్మన్, సభ్యులు అధ్యయనం లో భాగంగా బెంగళూరు లోనే బస చేస్తారు. ఈ రంగం లో నిష్ణాతులైన పలువురు నిపుణులతో సమావేశం అవుతారు.

## విజ్‌క్లబ్‌ను కొనుగోలు చేసిన శ్రీ చైతన్య గ్రూప్

న్యూఢిల్లీ, 25 మే 2022 : శ్రీ చైతన్యవిద్యా సంస్థల మద్దతుతో, ఇన్ఫినిటీ లెర్న్, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎడ్‌టెక్ బ్రాండ్, ఈ రోజు మరొక విభాగం – ఇన్ఫినిటీ ఫ్యూచర్జ్ లోకి ప్రవేశించింది. కంపెనీల ఆశయాన్ని పెంపొందించడానికి,




ఇన్ఫినిటీ లెర్న్ విజ్‌క్లబ్ అనే విద్యావిషయక సంస్థను కొనుగోలు చేసింది, ఇది 6–14 సంవత్సరాల మధ్య వయస్సు గల పాఠశాల పిల్లలకు దాని హెచ్. వో. టి. ఎస్. (హయ్యర్ ఆర్డర్ థింకింగ్ స్కిల్స్) మరియు స్మార్ట్‌టెక్ ప్రోగ్రామ్‌ల ద్వారా శ్రేష్ఠతను పెంపొందించే సంపూర్ణ అభిజ్ఞా అభివృద్ధి ఎడ్‌టెక్ స్టార్ట్–అప్.
ఇది ఇన్ఫినిటీ లెర్న్ యొక్క మొదటి సంవత్సరం ఆపరేషన్‌లో మూడవ సముపార్జనను సూచిస్తుంది. మునుపు ఇది టీచింగ్ కమ్యూనిటీ ద్వారా డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అయిన "టీచర్"ని మరియు కాన్సెప్ట్ ఆధారిత బహుభాషా కంటెంట్ ప్లాట్‌ఫారమ్ అయిన 'డోంట్ మెమోరైజ్' ని కొనుగోలు చేసింది. రాబోయే దశాబ్దంలో విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాల కొరకు, పాఠశాలల్లోని పాఠ్యాంశాలను దాటి మరింత విస్తృతంగా స్వీకరించాలని తెలుసు. ఫ్యూచర్ స్కిల్స్ యొక్క ఈ వర్గం వేగంగా అభివృద్ధి చెందుతుంది మరియు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వంటి ప్రముఖ సంస్థలు తమ ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ స్టడీస్‌లో ప్రచారం చేశాయి. ఈ నైపుణ్యాలు, రాబోయే దశాబ్దంలో చాలా ముఖ్యమైనవి అయినప్పటికీ, గణితం %డ% సైన్స్ వంటి విశ్లేషణాత్మక విషయాలకు బదిలీ చేయబడతాయి, ఇక్కడ విద్యార్థి ఈ నైపుణ్యాలను తెలివిగా నేర్చుకోవడానికి, తార్కికంగా ఆలోచించడానికి మరియు సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగించవచ్చు.

## నిర్మల్ ఇరిగేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### చెక్‌డ్యామ్ పనులు గడువులోగా ముగించాలి

### కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై మంత్రి మండిపాటు

### అధికారులతో సమీక్షించిన మంత్రి ఇంద్రకరణ్

హైదరాబాద్,మే25: నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి పంటలకు సాగునీరు అందేలా చూడాలని అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టుల భాగంగా చేపట్టిన పనులు పూర్తి



చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై మండిపడ్డారు. అరణ్య భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్యాకేజీ 27, 28, సదర్‌మాట్ బ్యారేజీ, చెక్ డ్యామ్ నిర్మాణాలు, చెరువుల మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులపై ఈ సమావేశంలో సమగ్ర చర్చించారు. గతేడాది కురిసిన భారీ వర్షాల వల్ల నిర్మల్ జిల్లాల్లో 110 చెరువులు, కుంటలకు గండ్లుపడ్డాయని, వాటి పునరుద్ధరణ పనులు ఎంత వరకు వచ్చాయని మంత్రి ఆరా తీశారు. ఇప్పటివరకు 28 చెరువులు, కుంటల పునరుద్ధరణ పనులు పూర్తి అయ్యాయి, మిగితా పనులు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ మొదటి విడతలో నిర్మల్ జిల్లాలో చేపట్టిన 21 చెక్ డ్యాంల నిర్మాణ పనుల్లో 18 చెక్ డ్యాంల పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన 3 చెక్ డ్యాంల పనులు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. మరోవైపు రెండవ దశలో సుమారు 43 చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. ప్రస్తుతం 150 కోట్లతో 25 చెక్ డ్యాం (నిర్మల్ జిల్లాలో 23, మంచిర్యాల జిల్లా జన్నారం పరిధిలో 2) ల నిర్మాణానికి ఎస్టిమేట్స్ సిద్దం చేసి టెండర్లు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. జూలై లోగా చెరువులకు నీళ్లు అందించేలా నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సదర్మాట్ బ్యారేజ్ గేట్ల బిగింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ప్యాకేజీ– 28 లో కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో పాత టెండర్లను రద్దు చేసి, కొత్తగా టెండర్లు చేపట్టే ప్రక్రియను త్వరితగితన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముధోల్ నియోజకవర్గంలోని గుండెగాం ముంపు సమస్యను త్వరగా పరిష్కరించాలని ముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ వెంటనే పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) మురళీధర్, ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జ్ సీఈ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్ఈ సుశీల్ కుమార్, ఈఈ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా పేషెంట్స్‌కు డబ్బు తిరిగి ఇవ్వాల్సిందే

### పలు ఆసుపత్రులకు వైద్య ఆరోగ్య శాఖ నోటీసులు జారీ

### ఫిర్యాదులపై చర్యలకు దిగిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ



హైదరాబాద్,మే25: కరోనా మహమ్మారి వెలుగులోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ ఆస్పత్రి నుంచి చిన్న ఆసుపత్రులు కూడా తమ దగ్గరకు చికిత్స కోసం వచ్చిన బాధితుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేశాయని ఆరోపణలు అనేకం వినిపించాయి. అయితే తాజాగా హైదరాబాద్ పరిసరాల్లోని ఆసుపత్రులు అధిక ఛార్జీలు వసూలు చేశారనే ఫిర్యాదులపై తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ చర్యలకు దిగింది. ఇందులో భాగంగా మొత్తం 44 ఆసుపత్రులకు పేషంట్లకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సిందిగా వైద్య ఆరోగ్య శాఖ నోటీసులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఏకంగా రూ.1.61 కోట్ల మొత్తం రోగుల కుటుంబాలకు తిరిగి ఇచ్చారు. ఇందులో భాగంగా ఏకంగా జూన్ 22, 2021 నాటికి రోగుల కుటుంబాలకు రూ. 1,61,22,484 తిరిగి ఇచ్చినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నాలుగు ఆసుపత్రులు ఒక్కొక్కటి రూ. 10 లక్షలకు పైగా తిరిగి ఇవ్వగా.. కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి రోగి కుటుంబ సభ్యులకు మొత్తం రూ. 27.41 లక్షలు తిరిగి ఇచ్చి అగ్రస్థానంలో నిలిచింది. నగరంలోని కూకట్‌పల్లి, ఎల్‌బీనగర్, సచివాలయం, హైటెక్ సిటీ, బషీర్‌బాగ్, గచ్చిబౌలి, నాగోల్ ఇలా అనేక ప్రాంతాల్లోని అనేక ఆస్పత్రులు తాము కరోనా సమయంలో వసూలు చేసిన డబ్బులను రోగి కుటుంబాలకు తిరిగి ఇచ్చాయి. నగరంలోని పలు ఆసుపత్రులు ఎక్కువ మొత్తాన్ని వాపసు చేసినప్పటికీ.. ఎక్కువ ఛార్జీలు వసూలు చేసినట్లు గుర్తించిన అనంతరం రోగులకు డబ్బును తిరిగి ఇచ్చే ఆసుపత్రుల జాబితాలో మొత్తం 44 ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నట్లు ఆర్టీఐ వెల్లడించింది.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మోసం

### నాణ్యత ప్రమాణాలు కూడా పాటించడం లేదు

### రైతులకు మద్దతు ధర లభించడం లేదు

### మాజీ పీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య విమర్శ



హైదరాబాద్,మే25: వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు దీనావస్థలో ఉన్నారని మాజీ పీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య అన్నారు. రైతులకు మద్దతు ధర లభించడం లేదని, నాణ్యత ప్రమాణాలు కూడా పాటించడం లేదని ఆయన ఆరోపించారు. 33 శాతం ధాన్యంలో ఇబ్బంది ఉన్నా కొనాలన్న లక్ష్మయ్య.. వడ్లు పోయకున్న మిషన్ లో తేమ శాతం 1.5 చూపిస్తుందని మండిపడ్డారు. ఎండకు కాలే ఇసుకలో కూడా 18 శాతం తేమ చూపిస్తుందని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఇలా మోసం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సమీక్ష చేసేటోడు లేడని ఆయన విమర్శించారు. అంతేకాకుండా.. మోడీ హైదరాబాద్ టూర్‌పై కూడా స్పందించిన లక్ష్మయ్య.. ఐఎస్‌బీకి పునాది వేసింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. టాప్ 5 ఇన్స్టిట్యూషన్‌లలో ఐఎస్‌బీ ఒకటి అని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ వచ్చి ఏం చెప్తారు.. స్టూడెంట్స్‌కి..రాజకీయాల్లోకి రండి%ాా% నాలా ప్రధాని అవ్వండి అని చెప్తారా..? అని అన్నారు. ప్రధాని రావడం నీ స్వాగతిస్తున్నామని, కానీ మోడీ వచ్చిన బ్యాక్ గ్రౌండ్ ఏంటి..!? తెచ్చిన సంస్కరణలు ఏంటి..? అని ఆయన ప్రశ్నించారు. నల్ల చట్టాలకు ఆందోళనలో పంజాబ్ రైతులు చనిపోయారని, నల్ల చట్టాలకు మద్దతు ఇచ్చింది ఎవరు కేసీఆర్ కాదా..? అని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో రైతుల పరిస్థితి మాత్రం పట్టించుకోలేదు కానీ పంజాబ్ పోయాడు అంటూ విమర్శలు గుప్పించారు.

## అంతర్జాతీయ అథ్లెట్ పోటీలకు ఎంపికైన సుంకర మల్లీశ్వరి

సికింద్రాబాద్ మే 25 (ప్రజామంటలు): జపాన్ లో ఆగస్టు మాసంలో జరగనున్న అంతర్జాతీయ మాస్టర్ అథ్లెట్ పోటీలకు సుంకర మల్లీశ్వరి



ఎంపికైనట్లు పద్మారావు నగర్ లోని హెల్దీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.పి. భగవాన్, ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్.పీ. బాబులు తెలిపారు. కాగా ఇటీవల మాస్టర్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తిరువనంతపురం లో నిర్వహించిన 4వ మాస్టర్ అథ్లెటిక్స్ గేమ్స్ లో తెలంగాణా రాష్ట్రం నుండి పాల్గొన్న మల్లీశ్వరి 100, 200 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచి రెండు స్వర్ణ పతకాలు సాధించారు. సికింద్రాబాద్, వారాసిగుడా లో నివసించే ఈమె స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా, తాళ్ళ రేవు మండల్ సుంకర పాలెం గ్రామం. మల్లీశ్వరి అంతర్జాతీయ అథ్లెట్ పోటీలలో 100,200 మీటర్ల పరుగు పందెంలో పాల్గొనటానికి అర్హత సాధించడం అభినందనీయమని, 42 ఏళ్ల వయసులో సైతం ఉత్సాహంగా పోటీలలో పాల్గొనడం ఆమెకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తికి నిదర్శనమని భగవాన్ పేర్కొన్నారు.

## మానకొండూరు నియోజకవర్గంలో జోరుగా కాంగ్రెస్

### రైతు రచ్చబండ కార్యక్రమం

మనకొండూర్ మే 25 (ప్రజామంటలు): టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వములో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్న వరంగల్ సభలో తీర్మానం చేసిన రైతు డిక్లరేషన్ ను మానకొండూరు అసెంబ్లీ ఇంచార్జ్ మరియు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్



కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అధ్వర్యంలో మానకొండూరు మండలం కొండపల్కల, గంగిపల్లి, ఖాదర్ గూడెం గ్రామాలలో రైతు డిక్లరేషన్ అంశాల రచ్చబండ నిర్వహించి రైతన్నలకు, ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ గౌడ్, ఎంపిటీసీలు చలిగంటి సంపత్, గట్టు రజిత, మాజీ సర్పంచులు మర్రి ఓదెలు, బకారపు శ్రీనివాస్, చంటి చంద్రయ్య, మండల కో ఆర్డినేటర్ గసిగంటి సంపత్,అనుబంధ సంఘాల అధ్యక్షులు,గట్టు శ్రీధర్, రామిడి తిరుమల్ రెడ్డి, కానుగంటి మల్లికార్జున్,కనకం అశోక్, గ్రామ శాఖల అధ్యక్షులు గట్టు చంద్రమౌళి, మాసం రామకృష్ణ, ఆంకూస్, నాయకులు శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, హరీష్, సతీష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.



హనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని 28వ వార్డ్ లోని శ్రీ హనుమాన్ దేవాలయంలో కుటుంబసమేతంగా దర్శించుకున్న జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. వారిచే పూజలు నిర్వహించి, ఆశీర్వదించిన శ్రీ పెరంబుదూరు కిరణ్ కుమారాచార్యులు. వారి వెంట కౌన్సిలర్ మేక పద్మావతీ పవన్ వున్నారు.



బుధవారం హైదరాబాద్ లోని కేబిఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన కెప్టెన్ వొడితల లక్ష్మీకాంతారావు (ఎంపీ రాజ్యసభ) మనవడు హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ కుమారుడి వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు దంపతులు మరియు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.

## దళిత బంధు పథకం ద్వారా ట్రాక్టర్ పంపిణీ

మెట్ పల్లి 25 (ప్రజామంటలు): మెట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్యక్కపల్లి గ్రామానికి చెందిన చెప్పాల నరసయ్య దళిత బంధు పథకం కింద జీవనోపాధి కోసం ట్రాక్టర్ కొనుగోలు మంజూరు



కాగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దళిత బందు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజాగౌడ్, మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, నోముల లక్ష్మారెడ్డి, జావిద్ పాల్గొన్నారు.

### పెరుగుతున్న ధరలు, పన్నులకు నిరసనగా

# మే 30న కలెక్టరేట్ వద్ద ధర్నా

జనగామ మే 25 (ప్రజామంటలు): కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు, మోపిన పన్నుల భారాలకు నిరసనగా మే 30వ తేదీన వామపక్ష పార్టీలు తలపెట్టిన జనగామ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాను ప్రజలందరు విరివిరిగా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. హెచ్. రాజారెడ్డి,సిపిఎం కార్యదర్శి పిలుపునిచ్చారు. బుధవారం జనగామ జిల్లా సిపిఐ, సిపిఎం పార్టీల ఉమ్మడి సమావేశం జనగామ పట్టణ కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. సుగుణమ్మ, ఇర్రి అహల్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి వారు మాట్లాడుతూ.... కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రెండు, మూడింతలు పెరిగాయన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా అప్పుడున్న పెట్రోల్ ధర లీటర్ రూ.40, గ్యాస్ సిలిండర్ ధర రూ. 300 ఎక్కువని తాము అధికారంలో వస్తే తగ్గిస్తామన్న చెప్పిన హామీ తుంగలో తొక్కడమే కాక అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మూడింతల ధరలు పెరిగాయని ఎద్దేవా చేశారు. అంబానీ, అదానీలకు వేల కోట్లు రాయితీలు ఇచ్చే ప్రభుత్వం పేద ప్రజలకిచ్చే గ్యాస్‌పై ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. పెరుగుతున్న ధరలు, పన్నుల భారాలకు నిరసనగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న భారాలను నిరసిస్తూ వామపక్ష పార్టీలు మే 30వ తేదీన తలపెట్టిన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో ప్రజలందరూ పాల్గొనాలని




పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, భూక్యా చందు నాయక్, సుంచు విజేందర్, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు ఆది సాయన్న, మంగళంపల్లి జనార్దన్, చొప్పరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు ఎందుకు పెట్టొద్దు?

హుస్నాబాద్ మే 25 ( ప్రజామంటలు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కోనసీమ ప్రాంతంలో గల అమలాపురం జిల్లాకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు ఎందుకు పెట్టొద్దని డీడబ్ల్యూజేఎస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మంద జనార్ధన్ డిమాండ్ చేశారు. బుధవారం




స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఆధారంగానే నూతన జిల్లాలు ఏర్పాటు చేసుకున్నారు. మరి ఆ రాజ్యాంగ నిర్మాత పేరును ఒక జిల్లా కు పెట్టడం వ్యతిరేకించడం వెనక కులంకరానికి నిదర్శనమని చెప్పారు. కోనసీమ ప్రాంతంలోని మేధావులు, విద్యావంతులు చర్చలు జరిపి అమలాపురం జిల్లాకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును కొనసాగేందుకు కృషి చేయాలని కోరారు. కోనసీమలో జరుగుతున్న విధ్వంసం రాజకీయాలకు అతీతంగా కులం గజ్జిని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. దళిత్ వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు దేవి కిరణ్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల పేర్లను జిల్లాలకు నామకరణం చేసినప్పుడు రాజ్యాంగ నిర్మాత పేరును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం తప్పేంటని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులానికి పెద్దపీట వేస్తున్నారని విమర్శించారు. జిల్లా కమిటీ సలహాదారులు ప్రసాద్ మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ వైయస్సార్ అల్లూరి సీతారామరాజు టంగుటూరి ప్రకాశం పొట్టి శ్రీరాములు నాయకుల పేర్లను జిల్లాలకు పెట్టినప్పుడు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును ఎందుకు కోనసీమ కు పెట్టొద్దు తెలపాలని డిమాండ్ చేశారు. అత్యధిక జనాభా ఉన్న ప్రాంతంలో అంబేద్కర్ పేరు పెట్టడం ఆ ప్రాంతం ప్రజలకు జీర్ణించు కోలేక పోతున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని సున్నితంగా పరిష్కరించి అంబేద్కర్ పేరును కొనసాగింపు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సలహాదారులు పత్రి ప్రకాష్, జిల్లా కోశాధికారి దాసరి చంద్రం, ప్రతినిధులు నవజీవన్, నర్సింలు, నగేష్, నరసయ్య, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీ రోడ్డు గాంధీ విగ్రహం చారిత్రాత్మకం...

### దాని జోలికి వెళ్ళకండి, మంత్రి తలసాని కి మర్రి శశిధర్ రెడ్డి బహిరంగలేఖ

సికింద్రాబాద్ మే 25 (ప్రజామంటలు): సికింద్రాబాద్ ఎం.జీ రోడ్డు లోని పూజ్య బాపూజీ మహాత్మాగాంధీ విగ్రహాన్ని అక్కడి నుంచి కదలించవద్దని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత మర్రి శశిధర్ రెడ్డి రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ కు బహిరంగ లేఖ రాశారు. ఎం.జీ రోడ్డు లోని గాంధీజీ విగ్రహానికి ఎంతో చరిత్ర ఉందన్నారు. స్వాతంత్ర్యం రాకముందు గాంధీజీ సికింద్రాబాద్ సందర్శించారని, అప్పుడు జేమ్స్ స్ట్రీట్ రైల్వే స్టేషన్ లో దిగి, అక్కడి నుంచి ప్రయాణం చేసినందున, వారి జ్ఞాపకార్థం ఆ చోట ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అప్పటి ప్యారడైజ్ థియేటర్ యజమాని స్వర్గీయ తోడుపునూరి అంజయ్య గౌడ్ ఈ గాంధీ విగ్రహాన్ని ఇటలీ దేశంలో ప్రత్యేకంగా పంచలోహాలతో తయారు చేయించారని, 70 ఏండ్లు గడిచినప్పటికీ ఈ విగ్రహం మాత్రం చెక్కుచెదరలేదని, ఎలాంటి పెయింటింగ్ ఇప్పటి వరకు వేయలేదన్నారు. మన దేశంలో ఇదే మొట్టమొదటి మహాత్మాగాంధీ విగ్రహమని, బహుశా ప్రపంచంలోనే మొదటి విగ్రహమని చారిత్రకారులు చెబుతుంటారని పేర్కొన్నారు. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ స్వయంగా సికింద్రాబాద్ కు వచ్చి 1951 లో పంచలోహ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారని తెలిపారు. ఆ కార్యక్రమంలో నెహ్రూతో పాటు సోదరి విజయలక్ష్మీ పండిట్, సరోజిని దేవి నాయుడు, కూతురు పద్మజ నాయుడు ఉన్నారు. అలాగే బూర్గుల రామకృష్ణారావు, బీవీ గురుమూర్తి, విగ్రహాదాత అంజయ్య కూడ ఉన్నారని మర్రి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇంతటి ఘనచరిత్ర కలిగిన గాంధీ విగ్రహాన్ని ఇక్కడి నుంచి కదిలించడానికి మీరు యత్నించడం చూస్తుంటే కేసీఆర్ లాగా పాత జ్ఞాపకాలను తుడిచేయాలనే మూర?పు ఆలోచన చేస్తున్నారా..? అని ప్రశ్నించారు. తాము ఎలాంటి రాజకీయాలు చేయడం లేదని, ఇందులో



తమ స్వార్థం కూడ ఏమీలేదన్నారు. విగ్రహ ప్రదేశంలో బ్యూటిఫికేషన్ (సుందరీకరణ) చేస్తే తమకు అభ్యంతరం లేదని, అందుకు తాము స్వాగతిస్తామన్నారు. విగ్రహాన్ని స్థానచలనం చేసే ముందు, విగ్రహ దాత ఫ్యామిలీలో ముఖ్యులు జస్టిస్ అమర్నాథ్ గౌడ్ ను సంప్రదించాలని కనీస భాధ్యత మీకు లేదా? అని తలసానిని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రజలు ఛీ కొట్టకముందే వెంటనే గాంధీ విగ్రహాన్ని స్థాన చలనం చేసే ఆలోచన మానుకోవాలని మర్రి శశిధర్ రెడ్డి బహిరంగ లేఖలో మంత్రి తలసానికి విజ్ఞప్తి చేశారు.

## అంతర్జాతీయ వాస్తు పురస్కారాలను అందుకున్న నిర్మల నిరంజన్ చారి

జనగామ మే 25 (ప్రజామంటలు): కేరళ కొచ్చిన్ లోని హాలీడే ఇన్ ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన అంతర్జాతీయ స్థాయి జ్యోతిష్య మహా సదస్సులో "ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ వాస్తు ఎక్స్పర్ట్",




"ఇండో అమెరికన్ వాస్తు శాస్త్ర అవార్డ్ " పురస్కారాలతో పాటు "లైఫ్ టైం మెంబర్ షిప్" జనగామ జిల్లా దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన డాక్టర్ పానుగంటి, నిరంజన్ చారి అందుకున్నారు. ప్రముఖ మల్టీ నేషనల్ ఆస్ట్రోలజీ, ఆస్ట్రోనమీ రీసర్చ్ ఆర్గనైజేషన్ (యూఎస్ఎ). ఇంటర్నేషనల్ ఆస్ట్రోలజీ ఫెడరేషన్, ఇండియన్ చాప్టర్ ఆర్గనైజేషన్ (ఐ ఎ ఎఫ్) వారు ఈ అవార్డును ప్రధానం చేశారు. పిగ్గీ విల్ మాట్ బేకర్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ ఇంటర్నేషనల్ ఆస్ట్రోలజీ ఫెడరేషన్ టెక్సాస్ (యూఎస్ఎ) డీ విన్నీ చైర్ ఉమెన్ ఫ్లోరిడా (యూఎస్ఎ), శివకుమార్ యాదవ్ మినిస్ట్రీ ఆఫ్ లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ గౌట్ ఆఫ్ ఇండియా న్యూ ఢిల్లీ తేజస్కర్ పాండే, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ఇన్ ఫోర్స్ మెంట్ ఉత్తరప్రదేశ్, డా. హెచ్ఎస్ రావత్, స్పిరుచ్వల్ ధర్మగురు ప్రొఫెసర్ ఆఫ్ జ్యోతిష విద్యాలయ న్యూఢిల్లీ, నాగరీష్ జడ్జ్ ఆఫ్ హై కోర్ట్ కేరళ ముఖ్య అతిథులుగా ప్రతిష్మాత్మకంగా నిర్వహించిన జాతీయ స్థాయి జ్యోతిష్య సభలో సదస్సు ప్రత్యేక ఆహ్వానం మేరకు జనగామ జిల్లా కేంద్రం నీర్మాలకు చెందిన ప్రముఖ వాస్తు నిపుణులు, స్వర్ణ కంకణ సన్మానితులు వాస్తు శేఖర , వాస్తురత్న, అభినవ వాస్తు సామ్రాట్ డాక్టర్ పానుగంటి నిరంజనా చారికి ఐఏఎఫ్ సంస్థ అత్యంత ప్రతిష్మాత్మకమైన ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ వాస్తు ఎక్స్పర్ట్, ఇండో అమెరికన్ వాస్తు శాస్త్ర పురస్కారాలతో పాటు లైఫ్ టైం మెంబర్ షిప్ లను ఘనంగా సన్మానం చేసి అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ఇండియన్ డైరెక్టర్ దివ్య హరీ , దివాకరణ్ గారు మాట్లాడుతూ తెలంగాణ లో నూతన, సనాతన వాస్తును మేళవించి అద్భుతంగా అందిస్తున్న సేవలను, పరిశోధనలను గౌరవిస్తూ ఈ పురస్కారాలని ప్రదానం చేసినట్లు తెలిపారు. నిరంజన్ చారి మాట్లాడుతూ.... అంతర్జాతీయ అతిరథ మహారథుల సమక్షంలో తన సెమినార్ ను వేదిక పైన ఇటువంటి అత్యున్నత పురస్కారాన్ని అందుకోవడం సంతోషంగా ఉందని, మహా వేదిక పైన మాట్లాడే ఈ అవకాశాన్ని కల్పించిన సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. జనగామ జిల్లావాసులు, గ్రామ ప్రముఖులు పల్లా సుందర్ రెడ్డి, మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, మేడ వెంకటేష్, ఎడమ నర్సిరెడ్డి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## బొడ్రాయి, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..

### పాల్గొన్న మంజులారెడ్డి

అక్కన్నపేట మే 25 ( ప్రజామంటలు): హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గొల్లపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు బొడ్రాయి, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన



సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి కి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆ తల్లి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంజులరెడ్డి మాట్లాడుతూ%శా%. ఊరు ఊరంతా పండుగ వాతావరణం కనిపిస్తుందని, అందరు కలిసి కట్టుగా ఉంటూ, సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. నన్ను ఆహ్వానించిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలియచేస్తూ, మీరు చూపించిన అభిమానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. వీరి వెంట గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, మంజులక్క యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ సెంటర్ ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో

మల్లాపూర్ మే 25 (ప్రజామంటలు): మండలంలోని కుస్తపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సరికేల లక్ష్మీ మహిపాల్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో కుస్తపూర్ లోని ఐకేపీ సెంటర్ ని సందర్శించారు. అలాగే తేమ శాతం సరిగ్గా చూసుకొని వడ్ల కొనుగోళ్లను వేగవంతం చేయాలని చెప్పడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్, సర్పంచ్ సరికేల లక్ష్మీ మహిపాల్, ఏపియం రాజేష్, ఆర్ఐ, వీఆర్వో, గ్రామ కార్యదర్శి, ఐకేపీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 'మేము సైతం ఫౌండేషన్' ఆధ్వర్యంలో అన్నదానం

జనగామ మే 25 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రంలో మేముసైతం ఫౌండేషన్ స్ను కార్తీక్, తుంగ కౌశిక్, ఎం.డి. అబ్బాస్, మంగళంపల్లి రాజు ఆధ్వర్యంలో బుధవారం దామెర లాజరస్ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు



దామెర శ్రీలత కుమారుడు రభట్ జనగామ రాజరాజేశ్వరి అనాధ ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేము సైతం ఫౌండేషన్ సభ్యులు అసర్ల సుభాష్, ప్రవీణ్ కుమార్, సాయి పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ జాతరకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్

మానకొండూర్ మే 25 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని పచ్చునూర్ గ్రామంలో జరిగిన రేణుక ఎల్లమ్మ జాతరకు హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు అందరూ



సుఖ సంతోషాలతో, ఆయురు ఆరోగ్యాలతో చల్లగ ఉండాలని ఆ రేణుక ఎల్లమ్మ తల్లిని కోరుకున్న మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, విప్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ ఆరెపల్లి మోహన్. వారితో గ్రామ సర్పంచ్ వీరయ్య ,గౌడ సంఘ%శీ% అధ్యక్షులు ముదగాని అనిల్ గౌడ్, ఉప అధ్యక్షులు బైరగొని పరిశురాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి పంజల సదయ్య గౌడ్, మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య

చిగురుమామిడి మే 25 (ప్రజామంటలు): మండలం కేంద్రానికి చెందిన వంగ శ్రీలత భర్త శ్రీనివాస్, 35 సం.లు. ఈమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరికి 3 లక్షలు అప్పు ఉన్నది మరియు భర్త మోటార్ వైన్డింగ్ చేస్తూ ఉన్నాడు. అందులో సరైన గిరాకీలు లేక అప్పులు ఎలా చెల్లించాలో అని తెలియక మనస్థాపం చెంది 25 న తెల్లవారుజామున 3 గంటలకు పురుగుల మందు తాగగా గవర్నమెంట్ హాస్పిటల్ కరీంనగర్ కి తీసుకొని వెళ్లగా డాక్టర్ పరీక్షించి చనిపోయినది అని చెప్పినారు. మృతురాలి భర్త పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చిగురుమామిడి ఎస్సై సుధాకర్ తెలిపారు.



## హనుమాన్ జయంతి, జనగామ సిఐ పెళ్లి రోజు పరమేశ్వరుడికి అభిషేకాలు

జనగామ మే 25 (ప్రజామంటలు): హనుమాన్ జయంతి సందర్భంగా అలాగే జనగామ సిఐ దంపతులకు పెళ్లి రోజు పురస్కరించుకొని స్థానిక గుండ్ల గడ్డ ఉమామహేశ్వర గుడిలో రాజేష్ ఆధ్వర్యంలో మొదటగా పరమేశ్వరుడి లింగం కి అభిషేకాలు నిర్వహించారు. విభూదితో లింగాన్ని అలంకరణ చేసి, గజమాల



వేసిన అనంతరం హనుమంతుడికి ప్రత్యేక పూజ చేయడంతోపాటు స్వామివారికి 108 వడ లతో వడమాల, అరటి పండ్లు సమర్పించారు. ఈ పూజ కార్యక్రమంలో కళ్యాణ్, శ్రీకాంత్, నర్సింగరావు, అమృత, అనిత కళావతి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడి కమిటీ సభ్యులతో సిఐ మాట్లాడుతూ.... పెళ్ళి రోజు సందర్భంగా ఉమామహేశ్వర గుడికి వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం ప్రశాంతంగా ఉందని, ఈ గుడి లో ప్రశాంతంగా ఉన్నదని, గుడిలో పద్ధతులు బాగా ఉ న్నాయని, ఈ గుడికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని సంతోషంగా ఉందని అన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన జడ్పీటీసీ రవీందర్

చిగురుమామిడి మే 25 (ప్రజామంటలు): స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవిందర్ చిగురుమామిడి మండలం ఒగ్లాపూర్ గ్రామ మత్స పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎంద్ర యాదయ్య- పుష్పలత ల ఏకైక కుమారుడు రాజు- శాన్వి ల వివాహ మహోత్సవానికి హాజరై



నూతన వధూ వరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో జడ్పీటీసీతో రవీందర్ తో పాటు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జక్కుల రవి, మాజీ జెడ్పిటిసి అందె స్వామి, ఉ ప సర్పంచ్ తోట సతీష్, వార్డు సభ్యులు విష్ణుమా చారి, డాక్టర్ శ్రీనివాస్ లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, కంది రాజశేఖర్ రెడ్డి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జక్కుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## తాండ్రియాల ఎక్స్ రోడ్ పై రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు

కథలాపూర్ మే 24 (ప్రజామంటలు): తాండ్రియాల ఎక్స్ రోడ్ యాక్సిడెంట్ ఫ్రీ ప్రాంతంగా మార్చేందుకు ఆర్.అండ్.బి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. తాండ్రియాల ఎక్స్ రోడ్ ఏక్సిడెంట్ జోన్ గా ఉందని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ గడీల గంగ ప్రసాద్ అధికారులను



కోరగా ఆర్.అండ్.బి అధికారులు ఆక్సిడెంట్ జరిగే ప్రదేశాన్ని విశ్లేషించి చేపట్టాల్సిన చర్యలపై నడుం బిగించారు. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి వేములవాడ జాతీయ రహదారి, గ్రామ పంచాయతీ రహదారి తాండ్రియాల ఎక్స్ రోడ్డుపై రహదారికి ఇరువైపులా రంబుల్ స్ట్రిప్స్ (స్పీడ్ అలర్ట్ లైన్లు) ఏర్పాటు చేశారు. మానవ తప్పిదాలు వల్ల ప్రమాదాలు జరిగే స్పాట్ లో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేశారు. ఈ రంబుల్ స్ట్రిప్స్ వల్ల వేగంగా వచ్చే వాహనాల స్పీడ్ ను నియంత్రించి ప్రమాదాలను నివారించడానికి వీలుంటుందని పేర్కొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా మహా అన్నదానం

జనగామ మే 25 (ప్రజామంటలు): జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలో హనుమాన్ జయంతి ని పురస్కరించుకుని గ్రామంలోని



ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 800 మందికి అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంనకు సహకరించిన దాతలకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంద్రు సిద్దులు,నిడిగొండ శంకర్,గోనెల బొందులు, బుర్రి కృష్ణ, గోనెల కుమార్, బుర్రి కరుణాకర్, బుర్రి మహేందర్,రుద్ర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా జరిగిన హనుమజ్జయంతి వేడుకలు

జనగామ మే 25 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమత్ జన్మతిథి హనుమజ్జయంతి పురస్కరించుకొని



దేవాలయ ప్రధాన అర్చకులు జ్యోతిష్య శిరోమణి, మహర్షి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ వైదిక నిర్వహణలో బుధవారం నాడు వేడుకలు మహా వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ప్రాతఃకాల సుప్రభాత సేవతో మొదలుకొని గణపతి పూజ, పుణ్యఃవచనం, రక్షాబంధన, నవకళశ, ప్రధాన కళశస్థాపన, మండపారాధనలు, తదనంతరం స్వామి వారికి విశేషంగా పంచామృత, ఫలరసాలతో వివిధ ద్రవాలతో విశేషంగా మహాస్నపన అభిషేకం చేశారు. తదుపరి విశేష అష్టోత్తర శతనామావళి పూర్వక అర్చనలు, మహామంత్రపుష్పం, సేవాకాలం చేపట్టారు. పూజ అనంతరం మహాదాశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా అర్చకులు మోహనకృష్ణ మాట్లాడుతూ హనుమ వైశాఖమాస కృష్ణపక్ష దశమి రోజున జన్మించారని, ఆయన జయంతి ఉత్సవాన్ని గత పదకొండు సంవత్సరాలుగా అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. భక్తులందరికీ అభయాంజనేయ స్వామి కృపాకటాక్షాలు కలిగి, సుఖశాంతులతో వర్ధిల్లాలని మంగళాశాసన పూర్వక ఆశీర్వాదాలు అందించారు. ఈ ఉ త్సవంలో దేవాలయ కమిటీ సభ్యులు గజ్జెల నర్సిరెడ్డి, కందాడి మల్లారెడ్డి, పాశం శ్రీశైలం, కుర్రెముల రాంప్రసాద్, సత్యనారాయణ, యెలసాని రాంబాబు, కృష్ణమూర్తి, హనుమారెడ్డి, యాదగిరి రెడ్డి, అర్చకులు తంగెళ్ల శ్రీనివాస్, కృష్ణకుమార్ భార్గవ, శాయితేజ భార్గవ పాల్గొనగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మనగర్ లో నీటి కుంటకై తీర్మానం, భూమి పూజ

మెట్ పల్లి మే 25 (ప్రజామంటలు): ఆజాధికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో మొత్తం 75 కుంటల నిర్మాణం లో భాగంగా మెట్ పల్లి మండలం లోని ఆత్మనగర్ గ్రామంలో అమృత్ సరోవర్ నీటి కుంట నిర్మాణం తలపెట్టి దాంతో భవిష్యత్తులో ప్రజలకు తాగునీటి సమస్య, సాగు నీటి సమస్య, భూగర్భ జలాల నీటి మట్టం తగ్గుదల వంటి సమస్యలు ఉండవని జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ)బీ డిఆర్వి నరేష్, ఈసి లక్ష్మణ్, ఏపిఓ తిరుపతి రావు స్పష్టంగా ప్రకటించారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో "ఆజాధికా అమృత్ మహోత్సవ్" కార్యక్రమంలో భాగంగా నీటి కుంట నిర్మాణానికి గ్రామ తీర్మానం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆత్మనగర్ గ్రామ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్, మాట్లాడుతూ%ో%. భవిష్యత్తులో భావి తరాల ప్రజలకు తాగు నీరు, సాగు నీరు వంటి సమస్యలు లేకుండా చూడటంతో పాటు మరియు భూగర్భ జలాల నీటి మట్టం తగ్గడం వంటి సమస్యలు లేకుండా ఉండటానికి వర్షపు నీటిని నిల్వ చేయడం కోసం చేపడుతున్న ఈ కుంటను తొందరగా పూర్తి చేసి ఉ పయోగంలో తీసుకొస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద దాదాపు 6 లక్షల రూపాయల వ్యయంతో ఆత్మనగర్ గ్రామంలో నీటిని నిల్వ చేయటానికి కుంటను నిర్మించడం పట్ల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, గ్రామ శివారులో జీవ వైవిధ్యం మెరుగు అవుతుంది అని అభిప్రాయాన్ని గ్రామ సర్పంచ్ వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల్లో వ్యవసాయ భూములను బంగారు భూములుగా మార్చటానికి ఈ కుంటలు ఎంతో దోహదపడతాయని జగిత్యాల జిల్లా ఉపాధిహామీ అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మనగర్ గ్రామ సర్పంచ్ జరుపుల



శ్రీనివాస్, జిల్లా రిసోర్స్ పర్సన్ నరేష్, మెట్ పల్లి మండల ఇంజినీర్ కాన్సల్టెంట్, లస్మయ్య, ఉప సర్పంచ్ చిలివేరి విజయ్, టెక్నికల్ అసిస్టెంటు సుమన్, బండ రాజేందర్, నీలమ్మ, రాజమల్లయ్య, మైసరెడ్డి, బండ భరత్ ,బట్టు రమేష్,భూమయ్య, వార్డు సభ్యులు మారుతి, శేఖర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నిజాముద్దీన్, హరితహారం కమిటీ చైర్మన్ గొల్లపల్లి కిషోర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి మేట్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నితిన్ కుమార్ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణి

మెట్ పల్లి మే 25 (ప్రజామంటలు):
మెట్ పల్లి నితిన్ కుమార్ మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ కుమారుడైన నితిన్ కుమార్ 16 వ వర్ధంతి సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చేతుల మీదుగా కుట్టుమిషన్



నేర్చుకున్న 12 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నితిన్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ ద్వారా ఎందరో మహిళలు ఉపాధి పొందుతున్నారని అంతేగాక వారికి ఉ చితంగా ప్రతి సంవత్సరము ఉచిత కుట్టు మిషన్ ఇవ్వడం మరియు ఇతర పేదలకు చలికాలంలో చద్దర్లు పంపిణీ చేయడం 50 మందికి పైగా నెలకు సరిపడే వంట సామాగ్రి బియ్యము, పప్పు, ఇతరత్రా కుటుంబ అవసరాల వస్తువులు పంపిణీ చేయడం చాలా వారి మంచి తనానికి నిదర్శనమని సుజాత సత్యనారాయణ కుమారుడు రానా వేణి నితిన్ కుమార్ అందనంత దూరం వెళ్ళిన అతని జ్ఞాపకాలు మరువక సేవా కార్యక్రమంలో తన కుమారుని చూసుకుంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఈ రోజు డ్రా పద్దతిలో 12 మందికి ఉచిత కుట్టు మిషన్లు మరియు చీరలు పంపిణీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ, డాక్టర్ ఆనంద్ బాబు, డాక్టర్ మానస, బీమానాది సత్యనారాయణ, బావు శంకర్ గౌడ్, ఎఎంసి వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, రాజారామ్, షాకీర్, జియా, మార్గం హనుమాండ్లు, బర్ల రమేష్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేల మొక్కల్ని తన మీదే పెంచుకుంటున్న మొక్క

## డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి

జనగామ మే 25 (ప్రజామంటలు):
మొక్కలు పూలు పూసి, కాయలు కాసి విత్తనాలను నేల మీద జార విడిచి తమ జాతిని కాపాడుకుంటాయి. అదే ఓ మొక్క గుత్తులు గుత్తులుగా పూలు పూసి, పూసిన చోటే గుత్తులు గుత్తులుగా మొక్కల్ని పెంచితే ఎలా ఉంటుందో ఊహించండి. ఈ వేల మొక్కల చెట్లను అమెరిక కలబంద లేదా సెంచరీ ప్లాంట్స్ అంటారు. ఈ వింతైన మొక్కలు జనగామ జిల్లా, లింగాల ఘనపూర్ మండలం, నిడిగొండ గ్రామ సరిహద్దులో రైల్వే గేట్ వద్ద ఉన్నాయని డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి జనగామలో బుధవారం తెలిపారు. సెంచరీ ప్లాంట్ ఆకుల మధ్య నుండి సుమారుగా 12 అడుగుల ఎత్తు పెరిగిన కాడ పైకి లేస్తుంది. ఈ కాడ చుట్టూ చిన్నచిన్న పసుపు పూల గుత్తులు కలిగి పైదాకా పూస్తుంది. ఆరు నెలల క్రితం పూలు పూసిన ఈ మొక్కలు ఇప్పుడు మొక్కల గుత్తులతో అబ్బురపరుస్తున్నది. పిరమిడ్ ఆకారంలో ప్రతీ కాడ వందల మొక్కలు కలిగి గుత్తులు, గుత్తులుగా పైదాకా ఉంటాయి. అమ్మ ప్రేమను ఆకాశమెత్తు చాటుతున్నట్టు ఉంటాయి. ఒక్కసారి మాత్రమే పుష్పించిన తర్వాత ఈ మొక్క చనిపోతుంది.ఆలోపే పూలకాడా మొక్కల కాడ గా మారుతుంది. మొక్కలు నాలుగైదు అంగుళాలు పెరగగానే కిందపడి స్వతంత్రంగా పెరుగుతుంది. అందుకే ఈ మొక్కచుట్టూ వందలాదిమొక్కలుపెరిగి గుబురుగా తయారవుతుంది. నిడిగొండ గ్రామానికి చెందిన గేట్ మెన్ చింత వెంకటయ్య రిటైర్డ్ ఉద్యోగి 15 సంవత్సరాలుగా క్రితం సర్వీసులో ఉండగా నాటినట్లు తెలుస్తున్నది.

ఇదొక ఎడారి మొక్క. ఈ మొక్క శాస్త్రీయ నామం అగేవ్ అమెరికానా. అగేవ్ జాతిలో అనేక రకాల మొక్కలు ఉన్నాయి. వీటిని అనేక పేర్లతో పిలుస్తారు. శతాబ్దపు మొక్క (సెంచరీ ప్లాంట్), అమెరికా కలబంద, కిత్తనార (అగేవ్ అమెరికనా), తెలంగాణ ప్రాంతాల్లో శాకమట్ట లేదా శాగమట్ట అంటారు. జనగామ జిల్లాలోని కొన్ని గ్రామాలలో రక్కిసమట్ట అంటారు. దీనిని సెంచరీ ప్లాంట్ అని పిలిచినప్పటికీ, ఇది సాధారణంగా 10 నుండి



30 సంవత్సరాలు మాత్రమే జీవిస్తుంది. బూడిద-ఆకుపచ్చ ఆకులను కలిగి ఉన్నాయి, ఒక్కొక్క ఆకు ముదురు మార్జిన్‌తో మరియు కొన వద్ద భారీ ముళ్ళు ( స్పైక్) తో లోతుగా గుచ్చుతుంది. దీని నారతో తాళ్లను తయారు చేస్తారు. కొన్నిదేశాలలో ఆల్కహాలిక్ డ్రింక్ ఉత్పత్తి చేయడానికి, ముతక దుస్తులు తయారు చేయడానికి కూడా ఉ పయోగిస్తారు. వీటిని పంటలకు, తోటలకు, కంచెగా పెంచు కుంటారు. వీటి పూల కాండం నీటిలో తేలుతుంది. వీటి పూల కాండాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి కట్టకట్టి వాటి సహాయంతో పిల్లలు ఈత నేర్చుకుంటారని రత్నాకర్ రెడ్డి వివరించారు.

## ఇరువురి బైకులు ఢీకొని ఇద్దరు మృతి

భీమదేవరపల్లి మే 25 (ప్రజామంటలు): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్త పల్లి స్టేజి వద్ద జరిగిన రోడ్డు



ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ కు చెందిన లవ కుమార్, కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి లింగారెడ్డి ఎదురెదురు వస్తున్న క్రమంలో ఇరువురి బైకులు ఢీకొని అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచారు. అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నట్లు ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## స్పీడ్ మ్యాథ్స్ పై స్టూడెంట్స్కు వర్క్ షాప్

### మ్యాథ్స్ రాజా ను సన్మానించిన ట్రాఫిక్ అధికారులు

సికింద్రాబాద్ మే 25 (ప్రజామంటలు): వేసవి సెలవుల నేపద్యంలో గణిత నిపుణులు స్పీడ్ మ్యాథ్స్ రాజాగా పేరు గాంచిన రాజా నర్సింహారావు సిటీలోని గోష్ మహాల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో స్కూల్ స్టూడెంట్స్కు మ్యాథ్స్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన స్టూడెంట్స్కు గణిత శాస్త్రంలో మెళుకవలు,



ట్రిక్స్లు అవగాహన కల్పించారు. గణితం చాలా హార్డ్ సబ్జెక్ట్ కాదని, చిన్న, చిన్న ట్రిక్స్తో ఎంతో సులభంగా చేయవచ్చన్నారు. ఈసందర్భంగా స్పీడ్ మ్యాథ్స్ రాజా రాజనర్సింహారావును ట్రాఫిక్ డిపార్ట్మెంట్ అధికారులు జి.హరీష్, ఎండీ. అదిబ్ అక్తర్ లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉద్యోగంలో రిటైర్డ్ అయిన తర్వాత కూడ ఎంతో ఉత్సాహంతో సమాజ సేవలో నిస్వార్థంగా భాగస్వామ్యం అవుతున్న రాజానర్సింహారావును అధికారులు అభినందించారు.

## నూతన డ్రైనేజీ నిర్మాణానికి మంత్రికి వినతి

సికింద్రాబాద్ మే 25 (ప్రజామంటలు): బన్సీలాల్ పేట డివిజన్ భోలక్పూర్ అరుంధతి సేవా సంఘం ప్రాంతంలోని కాలం చెల్లిన డ్రైనేజీ తో సమస్యలు వస్తున్నాయని, నూతన డ్రైనేజీ లైన్ నిర్మించాలని



స్థానిక బస్తీ నాయకులు బుధవారం మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన మంత్రి బస్తీ ప్రాంతంలోని సమస్యగా మారిన డ్రైనేజీ స్థానంలో కొత్తది నిర్మించాలని మెట్రోవాటర్, సీవరేజీ అధికారులను ఆదేశించారు. అనంతరం బస్తీ నాయకులు మెట్రోవాటర్ సీవరేజీ జీఎం రమణ, మేనేజర్ వెంకటరావు లను కలసి వినతిపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో బస్తీ నాయకులు అశోక్, నర్సింగ్ రావు, గోవర్ధన్, శ్రీరాములు, నిమ్మ నాగలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. సమస్యను చెప్పగానే స్పందించి, పరిష్కారానికి చర్యలు తీసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కు బస్తీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాధకరంగా విద్యుత్ తీగలు...

### పట్టించుకోని ఏఈ...
### ప్రాణాలు పోతే గాని అధికార యంత్రాంగం స్పందించదా?!

మల్లాపూర్ మే 25 (ప్రజామంటలు): మండలంలోని మొగిలిపేట, నడికుడ సరిహద్దు లో గల ఇందిరమ్మ ఫీడర్ కు సఃబంధించిన ఒక



రైతు పొలంలో విద్యుత్ తీగలు వదులై పొలం కోసేటప్పుడు హార్వెస్టర్ కు తగిలే అవకాశం ఉండడంతో వాటి మధ్యలో స్థంబాల కొరకు గత 3 సంవత్సరాల నుండి ఎన్ని సార్లు విద్యుత్ ఏఈకి విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగి నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతేగాని అధికార యంత్రాంగం స్పందించదా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు పేర్కొన్నారు.

చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో జెడ్పీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ కాలువను సందర్శించి పనులను వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు తగు సూచనలు ఇచ్చిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ం% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. వీరితో పాటు ఉన్న మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి





జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వీధి హరిహర ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయము మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, హనుమాన్ చాలీసా భక్త బృందం ఆధ్వర్యంలో సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సంఘం సభాపతి తిగుళ్ల సూర్యనారాయణ శర్మ, కంజర్ల అనంతాచార్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవతరణ వేడుకలకు ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ

నిర్మల్,మే25: రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూ ఖీ అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా వేడుకలను ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరుపుకోవడం జరుగుతుందని, అందుకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జూన్ 2వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. కరోనా వలన గత రెండు సంవత్సరాలు మామూలుగా జరుపుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం మార్గదర్శకాలు, ఆదేశాలకు అనుగుణంగా జూన్ 2న జిల్లా, డివిజన్, మండలం, పంచాయ తీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. 3 రోజుల పాటు కార్యాలయంలో విద్యుత్ దీపాలతో అలంకరించాలని, ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయాలని అన్నారు. వేడుకల సందర్భంగా అంత రాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన అవార్డుల లిస్టును 28వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు.సాయంత్రం కవిసమ్మేళనం అంబేద్కర్భవన్లో ఏర్పాటు చేయడం జరిగిందని, అందరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

## ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు: జగ్గారెడ్డి

హైదరాబాద్,మే25: రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే జగ్గారెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణలో ఆస్పత్రుల నిర్మాణం చేపట్టలేదన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యేక కార్యాచరణ చేపడతామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల సిబ్బంది కొరత ఉ ందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని సీఎం కేసీఆర్ తుంగలో తొక్కారన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో సేవలు అందక పేదలు రోడ్డున పడ్డారన్నారు. పేదల ఆరోగ్యంతో ప్రభుత్వం ఆడుకుంటోందని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## రైతు డిక్లరేషన్ అమలుకు చిత్తశుద్ధితో కృషి

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రైతుకు మేలు: షబ్బీర్

కామారెడ్డి,మే25: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు సాధికారిత, ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తామని మాజీమంత్రి, కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ అన్నారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో రైతు డిక్లరేషన్పై రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాల వల్ల రైతులు వ్యయాప్రయాసలకోర్చి పండించిన పంటలకు గిట్టుబాటు దక్కడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల విషయంలో నాటకాలాడుతూ మోసాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ను ప్రజలు ఆదరించి అధికారంలోకి తీసుకువస్తే వ్యవసాయ అనుకూల నిర్ణయాలతో కూడిన వరంగల్ డిక్లరేషన్ను తప్పకుండా అమలుచేసి రైతులను ఆదుకుంటామన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరంగల్ రైతు డిక్లేరేషన్ను గడప గడపకు తీసుకెళ్లేలా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే వారిని ఆదుకోకుండా పక్క రాష్ట్రం పంజాబుకు వెళ్లి అక్కడి రైతులకు సీఎం కేసీఆర్ ఆర్థిక సహాయం చేయటం ఎంత వరకు సమర్ధనీయమన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రైతును రాజులా చేస్తే, టీఆర్ఎస్ ప్రభుత్వం బిచ్చగాళ్లలా చేసిందని విమర్శించారు.

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం తగదు

కరీంనగర్,మే25: ధాన్యం కొనుగోళ్లు, తరలింపులో జాప్యాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలుచోట్ల ధర్నా నిర్వహించారు. కొనుగోళ్లు, ధాన్యం తరలింపులో ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని ఆరోపించారు. రైతులు కేంద్రాల్లోనే పడిగాపులు కాయాల్సిన దుస్థితి దాపురిస్తోందన్నారు. ఇసుక రవాణా చేస్తున్న లారీలను కట్టడి చేయాలని, ధాన్యాన్ని తరలించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బస్తాకు 43 కిలోల ధాన్యం తూకం వేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు.

## అమలాపురం ఘటనలు బాధాకరం

### దాడికి పాల్పడ్డ వారిపై చర్య తీసుకోవాలి: గజ్జెల కాంతం

హైదరాబాద్,మే25: అమలాపురంలో మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యే సతీష్ ఇంటిపై జరిగిన దాడిని ప్రజా సంఘాల చైర్మన్ గజ్జెల కాంతం తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడినవారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు ప్రకటించడంపై అభ్యంతరం తెలపడాన్ని నిరసిస్తున్నామన్నారు. కొనసీమ జిల్లా పేరును డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా మారుస్తూ ఏపీ ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే దీనిపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే చెప్పేందుకు నెల రోజుల సమయం కేటాయించింది. ఈ నేపథ్యంలో జిల్లా పేరును మారమార్చొద్దంటూ కోనసీమ జిల్లా సాధన సమితి అమలాపురంలో మంగళవారం భారీఎత్తున ఆందోళన నిర్వహించింది. అదికాస్తా అదుపుతప్పి హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనతో సంబంధం ఉన్నవారు ఏ పార్టీకి చెందినవారైనా, ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని గజ్జల కాంతం డిమాండ్ చేశారు. మూడు రోజుల్లో అమలాపురం వెళ్తామని, దాడి జరిగిన ప్రాంతాన్ని సందర్శిస్తామని,మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యేకు అండగా నిలుస్తామని ఆయన చెప్పారు.

# వైభవంగా శ్రీఆంజనేయ స్వామి కళ్యాణం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి

చిగురుమామిడి మే 25 (ప్రజామంటలు):



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి లోని శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దివ్య క్షేత్రంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పూజ్య శ్రీశ్రీశ్రీ గురూజీ హుమేష్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ సువర్చలా సహిత ఆంజనేయ స్వామి వారి కళ్యాణం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు హుస్నాబాద్, కరీంనగర్, చిగురుమామిడి మండలంతో పాటూ సైదాపూర్ మండలం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. ఈ కళ్యాణ వేడుకల్లో చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, ముదిమాణిక్యం ఎంపిటిసి సభ్యుడు ఏలేటి రవీందర్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆకవరం భవాని శివప్రసాద్, ఉప సర్పంచ్ ముక్కెర పద్మ సదానందం, మోహన్ రెడ్డి, పొన్నం శ్రీనివాస్,పన్యాల రాజిరెడ్డి, తేరాల అమర్, మిడివేల్లి వెంకటయ్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు,హనుమాన్ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# సెమిస్టర్ ఫలితాలలో యన్ఎస్వి ప్రభంజనం

జగిత్యాల మే 25 (ప్రజామంటలు):

శాతవాహన యూనివర్సిటి ప్రకటించిన డ్రిగీ 1వ మరియు 3వ సెమిస్టర్ ఫలితాలలో స్థానిక యన్.ఎస్.వి. కో- 120 మంది విద్యార్థులు 8.5 కంటే ఎక్కువ జి.పి.ఎ. లు సాధించారు. 130 మంది విద్యార్థులు 8.0 కంటే ఎక్కువ జి.పి.ఎ లు సాధించి ఉత్తమ ఫలితాలను అందిపుచుకున్నారు.



ఎడ్యూకేషన్ మరియు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు కొత్తకొండ పూజిత, మ్రి మానస 9.5 జి.పి.ఎ. తో స్టాటస్టిక్స్ విభాగంలో యూనివర్సిటి టపాన్గా నిలిచారు. కడకుంట్ల కావేరి 9.35 జి.పి.ఎ. తో డెటా సైన్స్ విభాగంలో యూనివర్సిటి 2వస్థానంలో నిలిచారు. అదే విధంగా మ్యాడం శారిస్మ యం.పి.సి.యస్ విభాంగాలో 9.35తో యూనివర్సిటి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నరు. జంగిలి పావని 9.3, కొత్తూరి ఉదయా, మ్రి మౌనిక 9.26, చెట్టె రేవతి 9.25 సబు సుమలత 9.21, తిరునగరి సాయిస్మీత 9.19. చిలుక సుస్మిత 9.18, కొసారి భవాని 9.17, ముప్పిడి అఖిల 9.16, ఫిర్డస్ ఫాథిమా 9.14, కొక్కుల అక్షిత 9.14, 9.14 తుపే ఆర్తి 9.13, పాతక్ వైష్ణవి 9.1, కుంబోజి శ్వేత 9.1, కాశిరెడ్డి అంజన రెడి 9.06, బొంగొని అశ్విని 9.04, గాజర్ల అఖిల 9.04, అల్లె భాగ్యలక్ష్మి 9.04, ఎర్ర మౌనిక 9.04, కాసారపు విజయలక్ష్మి 9.04, మాదిహనాజ్ 9.02, లు ఉత్తమ ప్రతిభ కనబర్చి జగిత్యాల జిల్లా టపార్లుగా నిలిచారు. అదే విధంగా మొదటి మరియు మూడవ సెమిస్టర్ ఫలితాలలో యన్.ఎస్.వి. డిగ్రీ కాళాశాలలు ఓవరాల్గా 85 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి మాట్లడుతూ, జగిత్యాల లాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులు యూనివర్సిటి ర్యాంకులు సాధించాలంటే ఒక క్రమ శిక్షణా మరియు ఒక ప్రణాళిక ప్రకారం సెలబస్లను పూర్తి చేస్తు వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, ఎన్నో మాడల్ పరీక్షలు నిర్వహించడం ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. స్వర్గీయ నవీన్ రెడ్డి ఆశాయ సాధనకు అనుగుణంగా ఈ ఉత్తమ ఫలితాలు సాధించారని అలాగే ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఎంతో మంది కార్పోరేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు కావలిసిన అర్తమెటిక్ తరగతులు నిర్వహిస్తున్నమని తెలిపారు. కళాశాలలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమములో కళాశాల డైరెక్టర్ కాదారి మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి, చిటికెల శ్రీనివాస్ రెడ్డి, ఎఓ శంకరయ్య, అభినందనలు తెలిపారు.

# దినదిన ప్రవర్ధమానంగా భానుడి భగ భగలు

### పలు ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

### మొదలైన రోహిణి కార్తె.. ఎండ తీవ్ర పెరిగే అవకాశం

హైదరాబాద్,మే25: రోహిణి కార్తి వచ్చిందంటే చాలు ఎండలు తీవ్ర రూపం దాల్చుతాయి. రోహిణి కార్తెలో ఎండలకు రోకళ్లే పలుగుతాయానే నానుడి ఉంది. నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తొలిరోజుల్లో కొద్ది కొద్దిగా పెరిగి తాపం పెరుగుతోంది.దినదిన ప్రవర్ధమానంగా భానుడి



భగ భగలు మనపై తెలుస్తూనే ఉన్నాయి. మామూలుగా ఉండే ఎండల వేడిని తట్టుకోలేమంటే, ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండల తీవ్రత మరింత పెరుతుంతుంది. అయితే నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభమైంది. అయితే.. ఈ సంవత్సరం రోహిణి కార్తె మే 25న ప్రారంభమై జూన్ 8 వరకు ఉంటుంది.

రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు, ఎండ తీవ్రతలు, అగ్నిప్రమాదాలు, ఉక్క పోతలు ఎక్కువగా ఉండనున్నాయి. ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావున ఆరోగ్యరీత్యా తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఎక్కువ కుండ నీళ్లు తాగడం, మజ్జిగ, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్ళు, నిమ్మరసం, రాగి జావ, ఫలూదా లాంటివి ఎక్కువగా తాగడం వల్ల, ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుంది. కొంత ఉ పశమనం లభిస్తుంది. చిన్నపిల్లలకు మీరు ఉండే ఇంటి ఉ ష్ణోగ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి, బట్టలు మార్చండి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం మంచిది. ముఖ్యంగా సాటి జీవులైన పశు, పక్షాదులకు త్రాగడానికి మీరు నివసించే చోట వాటిని నీళ్ళు ఏర్పాటు చేయండి.మరోవైపు తెలంగాణలోరాగల మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కొన్ని జిల్లో కురుస్తాయని తెలిపింది. రాయలసీమ , పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం ఈరోజు బలహీనపడింది. ఈ రోజు కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు గతేడాదితో పోల్చితే వారం నుంచి పది రోజుల ముందే ఏపీ, తెలంగాణలోకి ప్రవేశిస్తున్నాయి. వీటి ఫలితంగా ఏపీ, యానాం, తెలంగాణలో పలుచోట్ల నేడు సైతం మోస్తరు వర్షాలు కురవనున్నాయని అధికారులు వెల్లడించారు. ఉత్తర కోస్తాంధ్ర, యానాంలో బలమైన వేడి గాలులు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. దక్షిణ కోస్తాలో కూడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. రాయలసీమలోనూ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. మరోవైపు.. తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు ఈ జిల్లాల్లో కురిసే అవకాశం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, ఖమ్మం, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నల్గొండ, రంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి వంటి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు.

# ఎస్టీ రిజర్వేషన్లపై మాటతప్పిన కెసిఆర్

### లంబాడీల ఐక్య వేదిక నేత విమర్శలు

హైదరాబాద్,మే25: లంబాడీలను సీఎం కేసీఆర్ మోసం చేశారని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్ మండిపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోశాధికారిగా భూక్యా శోభన్ బాబు నాయక్ ను నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాంపల్లి లోని వేదిక కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ... తాము అధికారంలోకి రాగానే ఎస్టీ రిజర్వేషన్లు పెంచుతామని చెప్పిన కేసీఆర్ మాట తప్పారని ఆరోపించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు దాటినా... ఎస్టీ రిజర్వేషన్ల పెంపుపై కనీసం ప్రస్తావించడంలేదని ÷ర్ అయ్యారు. ప్రత్యేక ఎస్టీ కమిషన్, ట్రైబల్ యూనివర్సిటీలకు సంబంధించి ఊసెత్తడంలేదని తెలిపారు. లంబాడీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్న రాజకీయ పార్టీలకు రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. లంబాడీల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే వాళ్లకే తమ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## వ్యాపారంలో మునిగిపోయిన మంత్రి

### జగదీశ్వర్ రెడ్డిపై ఎంపి కోమటిరెడ్డి విమర్శలు

నల్గొండ,మే25: అభివృద్ధి విషయంలో నల్గొండ జిల్లాకు అన్యాయం చేస్తూ ఓ పనికిమాలిన మంత్రిని నియమించారని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి భూఅక్రమాలకు, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రియల్ ఎస్టేట్ దందా కోసం కలెక్టరేట్ స్థలాన్ని మార్చి వందల కోట్లు సంపాదించారన్నారు. బినామీల పేరుతో తమ సొంత మండల కేంద్రమైన నార్కట్ పల్లి పెద్ద చెరువు 40 ఎకరాల భూమిని కబ్జా చేసి వెంచర్ నిర్మించాలని ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దీనిపైన కలెక్టర్కు ఫిర్యాదు చేశామని...సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుంటే తామే రంగంలోకి దిగుతామని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

## కొండగట్టులో ఘనంగా హనుమత్ జయంతి

### భారీగా తరలివచ్చిన భక్తులు

జగిత్యాల,మే25: మాల్యాల మండలం కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. కొండగట్టుకు భక్తులు భారీగా పోటెత్తారు. పుష్కరణిలో పుణ్య స్నానాలు ఆచరించి అంజన్నను దర్శించుకుంటున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. హనుమాన్ మాలదారులు కాలినడకన తరలివస్తున్నారు. అంజన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో కొండగట్టు కాషాయమయమయింది. ఆలయ పరిసరాలు జై శ్రీరామ్.. జై హనుమాన్ నినాదాలు, నామస్మరణతో మారుమోగుతున్నాయి. తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. స్వాములు మాల విరమణ చేస్తున్నారు. అయితే కొండగట్టు వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని అంటున్నారు. బస్సుల దగ్గర నుంచి పుష్కరిణిలో స్నానాల వరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్నారు భక్తులు. ప్రభుత్వం కొండగట్టును అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## తైక్వాండాలో రజత పతకాలు

### పిల్లలను అభినందించిన మంత్రి తలసాని

హైదరాబాద్,మే25: పిల్లలకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలని, అప్పుడే వారు మరింత ఉన్నతంగా రాణిస్తారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తల్లిదండ్రులకు సూచించారు. సైదాబాద్కు చెందిన న్యాయవాది ఫసియోద్దిన్ ఇద్దరు కుమార్తెలు ఉమైమా పాతిమా, సుమమ పాతిమా ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగిన నేషనల్ తైక్వాండో చాంపియన్షిప్లో రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కుమార్తెలతో కలిసి ఫసియోద్దీన్ మంత్రి తలసానిని మర్యాదపూర్వకంగా కలిశారు.మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంట చిన్న వయసులోనే నేషనల్ జాతీయస్థాయి పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించడం చిన్నారుల పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమన్నారు. పతకాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. మరింత రాణించేందుకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## ఆర్టీసిని లాభాల పట్టించే ప్రయత్నాల్లో ఉన్నాం

### సంస్కరణలతోముందుకెళుతున్నాం: సజ్జన్నార్

హైదరాబాద్,మే25: నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాట పట్టిస్తామని టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ అబిడ్స్లోని స్మైలింగ్ స్టార్స్ ప్లే స్కూల్ను సజ్జనార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం టీఎస్ ఆర్టీసీ నష్టాల్లో ఉందన్నారు. గతేడాది రూ. 2,200 కోట్ల నష్టం వచ్చిందని తెలిపారు. నష్టాలను అధిగమించి లాభాలబాట పట్టించేందుకు ఆర్టీసీ యాజమాన్యం కృషి చేస్తోందన్నారు. కొవిడ్తో పాటు ఇంధన ధరలు పెరగడంతో ఆర్టీసీ నష్టాల్లో ఉ ందన్నారు. కార్గో సర్వీస్లను మెరుగుపరుస్తామన్నారు. ఎలక్ట్రిక్ బస్సులు, కొత్త బస్సులు, నూతన సంస్కరణల ద్వారా రానున్న రోజుల్లో ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపిస్తామన్నారు. ఇటీవల అమలు చేసిన మ్యాంగో ఎక్స్ప్రెస్ ద్వారా ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని సజ్జనార్ పేర్కొన్నారు.

ఆర్టీసీని లాభాల్లోకి తేవడమే లక్ష్యంగా కొత్త సంస్కరణలు అమలులోకి తీసుకురాబోతున్నామని ఆయన వెల్లడించారు. సంస్కరణల్లో భాగంగా ఇటీవల తాము ప్రారంభించిన మ్యాంగో ఎక్స్ ప్రెస్ ద్వారా ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని ప్రస్తావించారు. ఈ స్ఫూర్తితో సేవలను మెరుగుపరచుకుంటూ త్వరలోనే ఆర్టీసీ కార్గో సర్వీస్, హాస్పిటల్ సర్వీస్, ఇంటివద్దకే ఆర్టీసీ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఎండీ సజ్జనార్ వివరించారు.

## అభివృద్ధిని చూసి పార్టీలోచేరికలు

### గులాబీజెండాలే తెలంగాణకు అండ:మంత్రి

సూర్యాపేట,మే25: గులాబీ జెండాయే అందరికి అండ అని.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని ప్రజలంతా నమ్ముతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. గత ఎనిమిదేండ్లుగా రాజకీయాలకతీతంగా జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై టీఆర్ఎస్లో చేరికలు జరగడం అభినందనీయమన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు(ఎస్) మండలం రామన్న గూడెంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెట్టు రాంరెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్లో చేరారు. వీరందరికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు.. గులాబీ కండువాను కప్పుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే విపక్ష పార్టీలు ఖాళీ అయ్యాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతోందన్నారు.

## టింబర్ డిపో కోసం 80వేలు లంచం

హైదరాబాద్,మే25: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అటవీ అధికారి శ్యామ్ను అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఎఫ్ఆర్వోతో పాటు విరియా నాయక్ అనే వ్యక్తిని సైతం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. టింబర్ డిపో అనుమతి కోసం రూ.80 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఎఫ్ఆర్వో అవినీతిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయనున్నట్లు ఏసీబీ డీఎస్పీ సూర్యనారాయణ తెలిపారు. శంషాబాద్ ఎఫ్ఆర్వో శ్యామ్ కార్యాలయంతో పాటు నివాసంలో అధికారులు సోదాలు నిర్వహించారు. శంషాబాద్ కోత్వాల్ గూడలో టింబర్ డిపో అనుమతి కోసం లంచం అడుగుతున్నారని తార్నాకకు చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com